http://www.agnidharanews.com

# అగ్నిధార

ఆదివారం 26 జనవరి 2025

నిజాల నిప్పు కణిక

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

# ఏ ఒక్కరికీ అన్యాయం జరగకూడదు

- పథకాలు అమలపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక సూచనలు..
- నేడు ఇందిరమ్మ ఇళ్లు.. రేషన్ కార్డుల పంపిణీ:
- అనర్హులకు లబ్ధి చేకూరిస్తే ఆయా అధికారులపై చర్యలు తప్పవు
- పథకాల అమలులో ఎలాంటి లోటుపాట్లు జరగడానికి వీలేదు
- ఫిబ్రవరి మొదటి వారం నుంచి మార్చి 31లోగా నాలుగు అమలు జరిగేలా చూడాలి
- సంక్షేమ పథకాల అమలు పై మంత్రులు, అధికారులతో సీఎం రేవంత్ సమీక్ష



హైదరాబాద్

పథకాల అమలులో నిజమైన లబ్ధిదారులకు ఏ ఒక్కరికీ అన్యాయం జరగ కూడదన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. అనర్హులకు లబ్ధి చేకూరిస్తే ఆయా అధికారులపై చర్యలు తప్పవని కాసింత ఘాటుగా హెచ్చరించారు. నాలుగు పథకాలను ప్రభుత్వం త్వరలో ప్రారంభించనుంది. ఈ క్రమంలో అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు సీఎం.ఆదివారం నుంచి నాలుగు పథకాలను అమలు చేయనుంది తెలంగాణ ప్రభుత్వం. ఈ క్రమంలో శనివారం ఉదయం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు సీఎం రేవంత్ రెడ్డి. సీఎస్ శాంతికుమారి సహా ఇతర విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. తొలుత గ్రామ, వార్డుల సభల గురించి ఆరా తీశారు. వారి నుంచి సమాచారం తీసుకున్నారు. పథకాల అమలులో ఎలాంటి లోటుపాట్లు జరగడానికి వీలేదన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఫిబ్రవరి మొదటి వారం నుంచి మార్చి 31లోగా నాలుగు అమలు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ మినహా అన్ని మండలాల్లో ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేయాలన్నారు. ఒక్కో పథకానికి ఒకొక్కరు చొప్పున నలుగురు అధికారులను నియమించనున్నారు.పథకాలు అమలపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక సూచనలు.. ఆపై హెచ్చరిక కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు ప్రజలకు ఇవ్వనుంది. లబ్దిదారులకు కచ్చితంగా న్యాయం జరిగాలని,

- మిగతా3లో




## వాళ్ల పేర్లు పెడితే రేషన్ కార్డులు ఇవ్వం

- బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు
- కేంద్ర ప్రభుత్వం ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తుంటే రేషన్ బియ్యంపై ప్రధాని ఫొటో ఎందుకు పెట్టడం లేదు
- ఇకపై కొత్త రేషన్ కార్డులపై ముఖ్యమంత్రితో పాటు ప్రధానమంత్రి ఫొటో కూడా పెట్టాల్సిందే
- దావోస్ వేదికగా లక్షల కోట్ల రూపాయల పెట్టబడులపై ఎంవోయూలు జరిగాయంటూ జరుగుతున్న కాంగ్రెస్ చేస్తున్న ప్రచారమంతా హంబక్

హైదరాబాద్

ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులపై కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇందిరమ్మ పేరు పెడితే కేంద్ర ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా ఇవ్వదని ఆయన స్పష్టం చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పేరు పెడితేనే ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు. కరీంనగర్‌లో శనివారం బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకుల ఫొటోలు పెడితే రేషన్ కార్డులు కూడా ఇవ్వబోమని

- మిగతా3లో



## 'యమునా నదిలో మునిగితేలు'

- కేజ్రీవాల్‌పై మండిపడ్డ అమిత్ షా
- హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారు
- కేజ్రీవాల్ నోరు తెరిస్తే అబద్దాలే మాట్లాడుతాడని అమిత్ షా విమర్శించారు. ఢిల్లీని క్లీన్ చేస్తానని చెప్పి చేయలేదు
- యమునా నదిని శుభ్రం చేయిస్తానని చేయించలేదు

సంఘర్షణ మన రైతులకు కొత్త కాదు..

## మోసం కాంగ్రెస్ పార్టీకి కొత్తకాదు

- కాంగ్రెస్ హామీలను నమ్మి మోసపోయిన రైతులు బలవన్మరణాలకు పాల్పడుతూనే ఉన్నారు.
- అన్నదాతలారా ఆత్మహత్యలు సమస్యకు పరిష్కారం కాదు
- నాగలి ఎప్పుడూ ఒంటరి కాదు.. నాగలి ఈ దేశపు భవిష్యత్తు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్

తెలంగాణలో అన్నదాతల ఆత్మహత్యలు కొనసాగుతూనే ఉన్నాయి. కాంగ్రెస్ హామీలను నమ్మి మోసపోయిన రైతులు బలవన్మరణాలకు పాల్పడుతూనే ఉన్నారు. ఇవాళ ఉదయం ఆదిలాబాద్ జిల్లాలో మరో రైతు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ స్పందించారు. సంఘర్షణ మన రైతులకు కొత్త కాదు.. మోసం ఈ కాంగ్రెస్ పార్టీకి కొత్త కాదు అని కేటీఆర్ పేర్కొన్నారు. దశాబ్దాల కాంగ్రెస్

- మిగతా3లో



## రక్షణ ఉత్పత్తి, సరఫరా రంగాల్లో సంయుక్తంగా కృషి

- భారత్, ఇండోనేషియాలు అంగీకారం
- మూడు రోజుల పర్యటనపై భారత్‌కు వచ్చిన సుబియాంతో ఆదివారం ఢిల్లీ కర్తవ్య పథ్‌లో గణతంత్ర దినోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలపై గులాబీ మౌనం

- త్వరలో తెలంగాణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు
- గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికపై.. అధికార కాంగ్రెస్ పార్టీ దృష్టి సారించింది.
- పార్టీ నుంచి, కేసీఆర్ నుంచి ఎలాంటి ఆదేశాలు రాకపోవడంతో అయోమయంలో నేతలు
- పోటీ చేయబోతున్నామని గానీ.. చేయడం లేదని గానీ చెప్పడం లేదు
- కాంగ్రెస్ మాత్రం గ్రౌండ్ వర్క్ చేస్తున్నాయి
- ఒక్క బీఆర్ఎస్ పార్టీనే క్షేత్రస్థాయిలో వర్క్ చేయడం లేదనే టాక్

హైదరాబాద్

త్వరలో తెలంగాణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. కరీంనగర్- ఆదిలాబాద్- నిజామాబాద్- మెదక్ ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికపై.. అధికార కాంగ్రెస్ పార్టీ దృష్టి సారించింది. ఇక్కడి నుంచి ప్రస్తుతం కాంగ్రెస్ సీనియర్ నేత టి.జీవన్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అటు బీజేపీ ఈ సీటుపై కన్నేసింది. కానీ బీఆర్ఎస్ మాత్రం మౌనంగా ఉంది. పార్టీ నుంచి, కేసీఆర్ నుంచి ఎలాంటి ఆదేశాలు రాకపోవడంతో నేతలు అయోమయంలో ఉన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారం కోల్పోయింది. ఆ తర్వాత 2024లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు రాలేదు. మూడో స్థానానికి పడిపోయింది. ఆ తర్వాత వరంగల్- నల్గొండ- ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక జరిగింది. దాంట్లోనూ బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి ఓడిపోయారు. ఈ నేపథ్యంలో.. కరీంనగర్- ఆదిలాబాద్- నిజామాబాద్- మెదక్ ఎమ్మెల్సీ ఎన్నిక తెరపైకి వచ్చింది. దీనిపైనా కేసీఆర్ ఎటూ తేల్చడం లేదు. పోటీ చేయబోతున్నామని గానీ..

- మిగతా3లో

## ఆయన బతికే ఉన్నారు

- మావోయిస్టుల సంచలన లేఖ
- ఎన్‌కౌంటర్‌లో బడే చొక్కారావు అలియాస్ దామోదర్ చనిపోలేదు
- సౌత్ జోన్ కమిటీ కార్యదర్శి సోమ్ తేర్ సమత పేరుతో లేఖ విడుదల
- పోలీసులు కావాలనే ఫేక్ లెటర్ క్రియేట్ చేశారు



వరంగల్

పూజార్ కంకేర్ ఎన్‌కౌంటర్‌పై మావోయిస్టు పార్టీ స్పందించింది. ఛత్తీస్‌గఢ్ దక్షిణ బస్తర్ కాంకేర్, మారేడుబాక అడవుల్లో మావోయిస్టులకు, పోలీసులకు మధ్య ఇటీవల ఎన్‌కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే. అయితే ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సెక్రటరీ దామోదర్ అలియాస్ బడే చొక్కారావు మృతిచెందినట్లు జరుగుతున్న ప్రచారాన్ని మావోయిస్టు పార్టీ తీవ్రంగా ఖండించింది.

- మిగతా3లో

# భారత్‌కు ముంబై మాస్టర్ మైండ్



**న్యూఢిల్లీ :** ముంబై మహానగరంలో పాకిస్థాన్ ఉగ్రవాదుల మారణహోమం తలుచుకుంటే ఇప్పటికీ భయంతో వణుకు పుడుతుంది. 2008 నవంబర్ 26న జరిగిన ముంబై దాడి యావత్ భారతదేశాన్నిగ్భ్రాంతికి గురి చేసింది. దాడి భయంతో ఎక్కడికక్కడ ప్రజలు భయాందోళనకు గురయ్యారు. 166 మందిని బలిగొన్న భయానక దృశ్యాన్ని నేటికీ ఆ దాడిలో బాధిత కుటుంబాలు మరిచిపోలేకపోతున్నాయి. నాటి ఈ ఘటనలో దోషిగా తేలిన పాకిస్థాన్ సంతతికి చెందిన ఉగ్రవాది తహవూర్ రాణాను భారత్‌కు తీసుకొచ్చేందుకు చేస్తోన్న ప్రయత్నం ఎట్టకేలకు ఫలించింది. రాణాను భారత్‌కు అప్పగించేందుకు అమెరికా సుప్రీంకోర్టు సమ్మతించింది. ముంబైలో 2008లో జరిగిన ఉగ్రదాడికి సంబంధించి కీలక నిందితుడిని భారతదేశానికి అప్పగించేందుకు అమెరికా సుప్రీంకోర్టు ఆమోదం తెలిపింది. తనను భారత్ కు అప్పగించకుండా అడ్డుకోవాలంటూ నిందితుడు తహవూర్ రాణా దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈ కేసులో రాణా దోషిగా తేలిన నేపథ్యంలో నేరస్థుల అప్పగింత నుంచి మినహాయింపు పొందలేదని స్పష్టం చేసింది. తహవూర్ రాణాను అప్పగించాలంటూ భారత ప్రభుత్వం చేసిన విజ్ఞప్తికి అమెరికా గతంలోనే సానుకూలంగా స్పందించింది. అయితే, రాణా కోర్టును ఆశ్రయించడంతో అప్పగింత వ్యవహారం వాయిదా పడుతూ వస్తోంది. ఇప్పటికే పలు కోర్టుల్లో వేసిన పిటిషన్లు కొట్టివేయడంతో చివరి ప్రయత్నంగా రాణా అమెరికా అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. తాజాగా సుప్రీంకోర్టు కూడా తిరస్కరించడంతో రాణాను భారత్‌కు అప్పగించడం ఖాయమని అమెరికా న్యాయ నిపుణులు చెబుతున్నారు. 26/11 ముంబై దాడితో సంబంధమున్న తహవూర్ రానాను త్వరలో భారత్‌కు తీసుకురావచ్చని తెలుస్తోంది. భారత్ ? అమెరికా అప్పగింత ఒప్పందం ప్రకారం, అతనిని భారతదేశానికి పంపడానికి 2024 ఆగస్టులో అనుమతి లభించింది. తనను భారత్‌కు అప్పగించవద్దంటూ పలుమార్లు రానా అమెరికా కోర్టులను ఆశ్రయించాడు. చివరికి జనవరి 1న భారత్‌కు అప్పగిస్తూ అమెరికా సుప్రీంకోర్టు గట్టిగా ఆమోదించింది. ప్రస్తుతం లాస్ ఏంజెల్స్ జైలులో ఉన్నాడుపాకిస్థాన్ సంతతికి చెందిన తహవుర్ రానా ఐఎస్ఐ, లష్కరే తోయిబాలో సభ్యుడు. ముంబై దాడి ఘటనలో రానా కీలక పాత్ర పోషించాడని నిఘా వర్గాలు తేల్చాయి. లష్కరే తోయిబాలో చేరడానికి ముందు, తహవ్వూర్ పాకిస్తానీ సైన్యానికి వైద్యుడిగా కొనసాగాడు. అనేక యుద్ధాలలో పాకిస్తాన్ సైన్యానికి చెందిన సైనికులకు చికిత్స చేశాడు. జనవరి 12, 1960లో జన్మించిన తహవుర్, పాకిస్తాన్‌లోని హస్సబ్దల్ జిల్లాలోని క్యాడెట్ కళాశాల నుండి వైద్య విద్యను అభ్యసించాడు. పాకిస్తాన్ ఆర్మీ నుండి పదవీ విరమణ చేసిన తరువాత, అతను కెనడా పౌరసత్వం తీసుకుని అక్కడికి వెళ్లి అక్కడ ఇమ్మిగ్రేషన్ వ్యాపారం ప్రారంభించాడు. 2011లో డెన్మార్క్ వార్తాపత్రిక కార్యాలయంపై దాడిలో లష్కరే తోయిబాకు మద్దతిచ్చినందుకు తహవుర్‌కు అమెరికన్ కోర్టు శిక్ష విధించింది. ఈ కేసులో 2013 జనవరి 17న, అక్కడి కోర్టు అతనికి 14 సంవత్సరాల జైలు శిక్ష విధించింది. అయితే ఇప్పటి వరకు 26/11 ముంబై దాడుల ఆరోపణలపై తహవుర్‌ను దోషిగా నిర్ధారించలేదు. తహవుర్, హెడ్లీ మొదట క్యాడెట్ కాలేజీ, హసన్ అబ్దుల్ మిలిటరీ కాలేజీలో కలుసుకున్నారు. ఆ తర్వాత ఇద్దరూ బెస్ట్ ఫ్రెండ్స్ అయ్యారు. డేవిడ్ కోల్‌మన్ హెడ్లీ కాలేజీలో ఉన్నప్పుడు అసలు పేరు దావూద్ గిలానీ. రానా పాకిస్తాన్ మెడికల్ కాలేజీలో కెప్టెన్ జనరల్ డ్యూటీలో చేరాడు. అతను గట్టి పాకిస్తానీ. భారత వ్యతిరేక భావజాలం కలిగిన వ్యక్తి. రానా 1997లో పాకిస్థాన్ నుంచి కెనడాకు వెళ్లి అక్కడ 2011లో కెనడా పౌరసత్వం తీసుకున్నాడు. రానా ఫస్ట్ వరల్డ్ ఇమ్మిగ్రేషన్ పేరుతో ఒక కంపెనీని స్థాపించాడు. చికాగో, టొరంటో, న్యూయార్క్‌లలో దాని కార్యాలయాలను కూడా స్థాపించాడు. రానా ఒట్టావాలో తన తండ్రి, సోదరుడుతో కలిసి ఇంటిని కూడా నిర్మించుకున్నాడు. తహవుర్ తమ్ముడు అబ్బాస్ రానా కెనడాలోని "ది హిల్ టైమ్స్" వార్తాపత్రికలో పనిచేశాడు. పాకిస్తాన్ ఆర్మీలో మేజర్‌గా ఉన్న మేజర్ ఇక్బాల్‌తో టచ్‌లో ఉంటూ కెనడా, అమెరికా, భారతదేశం గురించి అంతర్గత సమాచారాన్ని రానా పంచుకునేవాడు. ముంబై దాడులకు రానా ప్రధాన కుట్రదారుగా నిఘా వర్గాలు భావిస్తున్నాయి. 26/11 దాడిని హెడ్లీ నుండి పూర్తి చేయడంలో, అది మేజర్ ఇక్బాల్‌ను చేరేలా చేయడంలో తహవుర్ రానా ముఖ్యమైన పాత్ర పోషించాడు. ఆ తర్వాతే దాడికి సంబంధించిన బ్లూప్రింట్ సిద్ధమైంది. హెడ్లీని ముంబైకి పంపించి, ఎక్కడ దాడి నిర్వహిం చాలనే బాధ్యతను రానాకు అప్పగించినట్లు సమాచారం. అంతే కాదు, హెడ్లీని ఎవరూ అనుమానించకుండా ఉండేందుకు, రానా ముంబైలో తన ట్రావెల్ ఏజెన్సీ బ్రాంచ్‌ను ప్రారంభించాడు. 2013లో రానా తన స్నేహితుడు హెడ్లీతో కలిసి ముంబయి దాడికి పాల్పడ్డాడని, డెన్మార్క్‌లో దాడికి ప్లాన్ చేసినందుకు దోషిగా తేలింది. రానా అభ్యర్థన మేరకు హెడ్లీ శివసేన భవన్, మాతోశ్రీ, కొలాబా, నారిమన్ పాయింట్, సిద్ధివినాయక్ టెంపుల్ వంటి ప్రదేశాల్లో రెక్కీ నిర్వహించాడు. ఈ సమయంలోనే కలవాను కట్టిపడేసే ఆలోచన కూడా హెడ్లీ ఇచ్చాడు. దాడికి ముందు ఉగ్రవాదులు కాలవ ధరించి వచ్చినట్లు సమాచారం. విచారణ ప్రకారం, తాహవూర్ సలహా మేరకు హెడ్లీ పెద్దార్ రోడ్‌లోని ప్రసిద్ధ జిమ్‌లో చేరాడు. అందులో మహేష్ భట్ కుమారుడు ట్రైనర్‌గా ఉన్నాడు. హెడ్లీ తన స్నేహితుడిని కూడా చేసుకున్నాడు. తద్వారా పెద్ద మనషి ముసుగులో అతను ముంబైలో ఎక్కడికైనా వెళ్లేలా ప్లాన్ చేసుకసున్నాడు. 26/11 దాడుల కేసులో మహేష్ భట్ కుమారుడి వాంగ్మూలం కూడా తీసుకోవడం జరిగింది.

## రక్షణ ఉత్పత్తి, సరఫరా రంగాల్లో సంయుక్తంగా కృషి



**న్యూఢిల్లీ :** భారత్, ఇండోనేషియా మొత్తంగా ద్వైపాక్షిక సంబంధాలకు కొత్త ఊపు ఇవ్వడానికి శనివారం అంగీకరించాయి. ముఖ్యంగా రక్షణ ఉత్పత్తి, సరఫరా రంగాల్లో సంయుక్తంగా కృషి చేయడానికి రెండు దేశాలు అంగీకరించాయి. ప్రధాని నరేంద్ర మోడీ ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబొవో సుబియాంతోకు ఆతిథ్యం ఇచ్చారు. ఉభయులూ విస్తృత స్థాయిలో చర్చలు జరిపారు. మూడు రోజుల పర్యటనపై భారత్‌కు వచ్చిన సుబియాంతో ఆదివారం ఢిల్లీ కర్తవ్య పథ్‌లో గణతంత్ర దినోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. సుబియాంతోతోచర్చల అనంతరం మీడియాతో మాట్లాడిన ప్రధాని మోడీ ఇండోనేషియాను పది దేశాల ఆసియన్ కూటమిలోను, ఇండో పసిఫిక్ ప్రాంతంలోను భారత్‌కు 'ముఖ్యమైన భాగస్వామిగా అభివర్ణించారు. ఈ ప్రాంతంలో నిబంధనల ఆధారిత వ్యవస్థకు రెండు దేశాలు నిబద్ధమై ఉన్నాయని ఆయన చెప్పారు. 'నౌకాయాన స్వేచ్ఛ అంతర్జాతీయ చట్టానికి అనుగుణంగా ఉండేలా చూడాలని మేము అంగీకరిస్తున్నాం' అని మోడీ తెలిపారు. ఇండో పసిఫిక్ ప్రాంతంలో చైనా తన సైనిక దళ బలాన్ని పెంచుకుంటుండడం పట్ల ప్రపంచ వ్యాప్తంగా అంతకంతకు ఆందోళన వ్యక్తం అవుతున్న నేపథ్యంలో ఆయన ఆ వ్యాఖ్య చేశారు. 'మా ద్వైపాక్షిక సంబంధాల పరంగా వివిధ అంశాలపై మేము విస్తృతంగా చర్చలు జరిపాం' అని ప్రధాని తెలియజేశారు. రక్షణ ఉత్పత్తి, సరఫరా రంగాలపై సంయుక్తంగా కృషి చేయడానికి భారత్, ఇండోనేషియా అంగీకరించినట్లు ఆయన తెలిపారు. సాగరప్రాంత భద్రత రంగంలో శనివారం భారత్, ఇండేనేషియా సంతకం చేసిన ఒప్పందం నేర నివారణ, సోదా, రక్షణ, సామర్థ నిర్మాణం అంశాల్లో సహకారాన్ని మరింత పటిష్ఠం చేస్తుందని మోడీ చెప్పారు. మొత్తంగా ఆర్థిక సంబంధాల పెంపుదలకు వాణిజ్య రంగం, మార్కెట్ సౌకర్యం విస్తరించవలసిన ఆవశ్యకత గురించి రెండు పక్షాలు చర్చించినట్లు ఆయన తెలిపారు. 'ఫిన్‌టెక్, కృత్రిమ మేధ, ఇంటర్నెట్, డిజిటల్ సార్వత్రిక మౌలికవసతులు వంటి రంగాల్లో సహకారాన్ని పటిష్ఠం చేయాలని మేము నిర్ణయించాం' అని ప్రధాని తెలియజేశారు. సాగర ప్రాంత భద్రత, సైబర్ భద్రత, ఉగ్రవాద నిరోధం, తీవ్రవాదం నుంచి విముక్తి అంశాల్లో సహకారానికి ఉభయ పక్షాలు ప్రాముఖ్యం ఇచ్చాయని మోడీ చెప్పారు. బ్రిక్స్‌లో ఇండోనేషియా సభ్యత్వాన్ని కూడా ఈ చర్చల్లో భారత ప్రతినిధి బృందం స్వాగతించింది. ఇండోనేషియా అధ్యక్షుడు సుబియాంతో మీడియాతో మాట్లాడుతూ, తమ చర్చలు 'ఎటువంటి అరమరికలూ లేకుండా' సాగాయని వెల్లడించారు. ఉమ్మడి ప్రయోజనకర కీలక రంగాలు పెక్కింటిలో సహకారం విస్తరణకు ఉభయ పక్షాలు అంగీకరించినట్లు ఆయన తెలిపారు. 'భారత్‌తో ఆర్థిక భాగస్వామ్యం పెంపు అవసరమని మా అధికారులకు ఆదేశాలు ఇచ్చాను' అని సుబియాంతో తెలియజేశారు.

## 'యమునా నదిలో మునిగితేలు'



ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్‌పై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా న్యూఢిల్లీలో జరిగిన ఓ సభలో అమిత్ షా మాట్లాడారు. కేజ్రీవాల్ గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని షా విమర్శించారు. తాము అధికారంలోకి వస్తే యమునా నదిని ఏడేళ్లలో శుభ్రం చేస్తామని, యమునా నదిని లండన్‌లోని థేమ్స్ నదిలా మారుస్తానని, ఢిల్లీ ప్రజల ముందే తాను యమునా నదిలో మునకవేస్తానని గతంలో కేజ్రీవాల్ ఇచ్చిన హామీలను అమిత్ షా గుర్తుచేశారు. పదేళ్లు అధికారంలో ఉన్నా ఆ హామీ నెరవేరలేదని విమర్శించారు. కేజ్రీవాల్ యమునా నదిలో ఎప్పుడు మునక వేస్తాడా అని ఢిల్లీ ప్రజలు ఎదురుచూస్తున్నారని, ఆయన కచ్చితంగా యమునలో ప్రపంచ ప్రఖ్యాతమైన మునక వేయాలని షా డిమాండ్ చేశారు. ఒకవేళ యమునా నదిలో మునక వేయలేకపోతే మహా కుంభమేళాకు వెళ్లి త్రివేణి సంగమంలో మునక వేయాలని, చేసిన పాపాలను కడిగేసుకోవాలని అమిత్ షా సూచించారు. ఢిల్లీలో వాయు కాలుష్యం కూడా విపరీతంగా పెరిగిపోయిందని, కాలుష్యాన్ని అరికట్టడంతో కేజ్రీవాల్ సర్కారు పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు కేవలం రెండు వారాల ముందు నగరంలోని ప్రధాన సమస్యలైన నీటి కాలుష్యం, వాయు కాలుష్యం గురించి అమిత్ షా మాట్లాడటం చర్చనీయాంశమైంది. కాగా, కేజ్రీవాల్ నోరు తెరిస్తే అబద్దాలే మాట్లాడుతాడని అమిత్ షా విమర్శించారు. ఢిల్లీని క్లీన్ చేస్తానని చెప్పి చేయలేదని, యమునా నదిని శుభ్రం చేయిస్తానని చేయించలేదని ఆరోపించారు. అంతేగాక తనకు ముఖ్యమంత్రిగా తనకు ప్రభుత్వ బంగ్లా అక్కర్లేదని చెప్పాడని, కానీ ఆ హామీని కూడా విస్మరించి రూ.51 కోట్లతో 50 వేల చదరపు అడుగుల శీష్ మహల్ కట్టుకున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన రాజకీయ జీవితంలో కేజ్రీవాల్ అంత స్పష్టంగా అబద్ధాలు మాట్లాడే నాయకుడిని ఇంతవరకు చూడలేదని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీకి, అర్వింద్ కేజ్రీవాల్‌కు బుద్ధి చెప్పాలని, బీజేపీని గెలిపించాలని అమిత్ షా ఓటర్లను కోరారు. బీజేపీని గెలిపిస్తే కేవలం మూడేళ్లలో యమునా నదిని శుభ్రం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# ఆప్ ప్రచార పోస్టర్.. అవీనితిపరుల జాబితాలో రాహుల్



**న్యూఢిల్లీ:** జాతీయ స్థాయిలో 'ఇండియా' కూటమి భాగస్వాములుగా ఉన్న కాంగ్రెస్, ఆప్ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రత్యర్థులుగా తలపడుతున్నారు. ఉభయ పార్టీలు ఒకరిపై మరొకరు విమర్శలు గుప్పించుకుంటున్నాయి. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా 'ఆమ్ ఆద్మీ పార్టీ' కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. అవినీతిపరుల జాబితాతో విడుదల చేసిన ఈ కొత్త పోస్టర్‌లో కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ రాహుల్ గాంధీ ఫోటోను కూడా చేర్చింది. ఆప్, బీజేపీ వినూత్న శైలిలో ఇంతవరకూ పోటాపోటీగా పోస్టర్లు విడుదల చేయగా, అవీనితిపరుల జాబితా అంటూ రాహుల్‌ను కూడా అందులో చేర్చడం ఇదే మొదటిసారి. నిజాయితీలేని వ్యక్తులందరినీ నిజాయితీపరుడైన కేజ్రీవాల్ మించిపోయారు (కేజ్రీవాల్ హానిస్టీ విల్ టేక్ ఆన్ ది కరప్ట్) అనే శీర్షికతో ఆప్ వేసిన ఈ పోస్టర్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హెూం మంత్రి అమిత్‌షా, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, బీజేపీ నేతలు రమేష్ బిధూడి, ఢిల్లీ విభాగం అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ తదితరులు ఉన్నారు. జాతీయ స్థాయిలో 'ఇండియా' కూటమి భాగస్వాములుగా కాంగ్రెస్, ఆప్ ఉన్నప్పటికీ మొదట్లోనే అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తామంటూ ఆప్ ప్రకటించడంపై కాంగ్రెస్ గుర్రుమంటోంది. దీనికి తోడు ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీలైన సమాజ్‌వాదీ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్ బాహాటంగానే కేజ్రీవాల్‌కు మద్దతు ప్రకటించాయి. శరద్ పవార్ ఎన్‌సీ సైతం ఆప్ వైపు మొగ్గుచూపుతోంది. ఈ క్రమంలో ఆప్‌ను టార్గెట్ చేస్తూ రాహుల్ గాంధీ, అజయ్ మాకెన్ ప్రచార పర్వం సాగిస్తున్నారు. మోదీ తరహాలోనే కేజ్రీవాల్ తప్పుడు హామీలు గుప్పిస్తున్నారని, కాలుష్య నివారణ, ద్రవ్యోల్బణం అరికట్టడంలో కేజ్రీవాల్ దారుణంగా విఫమమయ్యారని రాహుల్ ఆరోపించారు. ఆరోగ్య శాఖలో భారీ కుంభకోణం జరిగిందంటూ కాగ్ నివేదిక ఇవ్వడంతో ఆ నివేదికను అసెంబ్లీకి సమర్పించకుండా కేజ్రీవాల్ జాప్యం చేశారని అజయ్ మాకెన్ మండిపడ్డారు.

**పరువునష్టం కేసు వేస్తామన్న సందీప్ దీక్షిత్**

ఆప్ పోస్టర్‌పై న్యూఢిల్లీ అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి సందీప్ దీక్షిత్ సీరియస్ అయ్యారు. సాక్ష్యాలు లేకుండా స్టేట్‌మెంట్లు ఇవ్వడం కేజ్రీవాల్‌కు ఒక అలవాటుగా మారిందని, దీనిపై ఈసీకి కాంగ్రెస్ ఫిర్యాదు చేస్తుందని అన్నారు. కేజ్రీవాల్‌పై క్రిమినల్ పరువునష్టం కేసు వేస్తానని చెప్పారు.

## మహిళలకు ఉచితాలు..

## రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలు కుదేలు


**ఎస్బీఐ తాజా నివేదిక**




ఎన్నికల్లో ఓట్ల కోసం రాజకీయ పార్టీలు ఉచితాల పేరుతో వివిధ హామీలు గుప్పిస్తుండటాన్ని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తప్పుపట్టింది. ఇలా ఉచిత పథకాలు ప్రకటిస్తూ పోతే రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలు తీవ్ర నష్టాలను చవిచూస్తాయని పేర్కొంది. ఇప్పటికే దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాల్లో వివిధ పేర్లతో ఈ తరహా ఉచిత పథకాలు అమలులో ఉన్నాయని, ఇలాంటి ఉచిత పథకాలతో రాష్ట్రాలు ఆర్థికంగా కుదేలవుతాయని ఎస్బీఐ అభిప్రాయపడింది. మహిళా సంక్షేమం పేరుతో వివిధ రాష్ట్రాలు అమలు చేస్తున్న నగదు బదిలీ పథకాల సునామీ ఆయా రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలను దెబ్బతీస్తుందని ఎస్‌బీఐ హెచ్చరించింది. ఓట్ల కోసం, ఎన్నికల్లో రాజకీయ ప్రయోజనం పొందే ఉద్దేశంతోనే ఈ తరహా పథకాలను కొన్ని పార్టీలు ప్రకటిస్తున్నాయని తన నివేదికలో పేర్కొంది. ఈ తరహా ఉచిత పథకాల వ్యయం దేశంలోని 8 రాష్ట్రాల్లో దాదాపు రూ.1.5 లక్షల కోట్లను దాటిందని తెలిపింది. ఆయా రాష్ట్రాలు ఆర్జిస్తున్న వార్షిక ఆదాయంలో ఈ పథకాల వ్యయం 3 నుంచి 11 శాతానికి సమానంగా ఉందని పేర్కొంది. ఒడిశా లాంటి రాష్ట్రాలు ఈ తరహా పథకాల వ్యయాలను పూడ్చుకునేందుకు పన్నేతర ఆదాయాలను పెంచుకొని, అప్పులను తగ్గించుకున్నాయని ఎస్బీఐ తెలిపింది. ఈవిధంగా ప్రణాళిక రచించుకోని కొన్ని రాష్ట్రాలు ఆర్థిక సవాళ్లను అధిగమిస్తున్నాయని పేర్కొంది. మహిళల సంక్షేమానికి ఉద్దేశించిన నగదు బదిలీ పథకాలకు నిధులను కేటాయించగల సామర్థ్యం దేశంలోని కొన్ని రాష్ట్రాలకు ఉందని, అందుకు ఒడిశాను ఉదాహరణగా తీసుకోవచ్చని వెల్లడించింది. ఒడిశాకు పన్నేతర ఆదాయాలు గణనీయంగా వస్తున్నాయని, దాంతో ఆ రాష్ట్రం కొత్తగా

# సనాతన ధర్మం వటవృక్షం.. పొదలతో పోల్చకూడదు: యోగి

ప్రయాగ్‌రాజ్: సనాతన ధర్మాన్ని వటవృక్షంగా ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అభివర్ణించారు. ఇతర పొదల తో దానిని పోల్చరాదని అన్నారు. ప్రయాగ్‌రాజ్ మహాకుంభ్‌లో విశ్వ హిందూ పరిషత్ ఏర్పాటు చేసిన సంత్ సమ్మేళన్‌లో ఆయన మాట్లాడుతూ, తీర్మానాలు కార్యరూపంలోకి రావాలంటే ఓర్పు అవసరమని, ఓర్పులేకుంటే ఏమీ సాధించలేమని అన్నారు. 'సనాతన్' అనేది ఒక పెద్ద వటవృక్షమని, చిన్నచిన్న పొదలతో దానితో పోల్చరాదని సూచించారు. మహాకుంభమేళాలో అతిపెద్ద సంత్ సమ్మేళన్ నిర్వహించిన వీహెచ్‌పీ కృషిని యోగి ఆదిత్యనాథ్ అభినందించారు. "మహాకుంభ్ నగర్‌లో భారతదేశ సనాతన సంప్రదాయాన్ని యావత్ ప్రపంచం వీక్షించింది. ఇంతపెద్ద ఈవెంట్‌ను అత్యంత వైభవోపేతంగా నిర్వహించిన వీహెచ్‌కి, నిర్వాహకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. అయోధ్యలో రాముల వారి ప్రతిష్ట కోసం 500 ఏళ్ల వేచిచూశాం. ఎట్టకేలకు అయోధ్యకు రాముడు



తిరిగివచ్చిన విషయాన్ని మనమంతా గుర్తుంచుకోవాలి" అని అన్నారు. విశ్వసనీయత, అధునికత మేళవించిన మహాకుంభ్‌ను ఇప్పుడు మనమంతా చూస్తున్నామని ఆదిత్యనాథ్ అన్నారు. " సనాతన ధర్మాన్ని ఆచరించే ప్రతి ఒక్కరూ గత ఏడాది 500 ఏళ్ల నిరీక్షణకు తెరపడి, అయోధ్యలో భవ్యరామాలయ నిర్మాణం జరగడం చూశారు. యావత్ ప్రపంచం వీక్షించింది. 2016లో 2 లక్షల 36 వేల మంది భక్తులు అయోధ్యను సందర్శించే 2024లో ఆ సంఖ్య 10 నుంచి 12 కోట్లకు చేరుకుంది" అని తెలిపారు.

**మహాకుంభ్‌కు 45 కోట్ల మంది..**

గత పది రోజుల్లో 10 కోట్ల మంది భక్తులు మహాకుంభ్‌లో పవిత్ర స్నానాలు ఆచరించారని, రాబోయే 35 రోజుల్లో ఈ సంఖ్య 45 కోట్లకు చేరుతుందని అంచనా వేస్తున్నామని యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. మహాకుంభ్ ఆధ్యాత్మిక కార్యక్రమం ఐక్యతా సందేశాన్ని చాటుతోందని, ప్రపంచంలోని నలుమూలల ప్రజలను మహాకుంభ్‌కు ఆహ్వానించామని చెప్పారు. ఇక్కడ అన్నపానాదులు, బసకు ఎలాంటి కొరతా లేదని చెప్పారు. సామరస్యం, కరుణ, అందరూ ఒక్కటేనన్న సందేశాన్ని మహాకుంభ్ ద్వారా ప్రపంచానికి చాటిచెప్పనున్నట్టు యోగి తెలిపారు.

# వాళ్ల పేర్లు పెడితే రేషన్ కార్డులు ఇవ్వం

-మొదటిపేజీ తరువాయి

హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తుంటే రేషన్ బియ్యంపై ప్రధాని ఫొటో ఎందుకు పెట్టడం లేదని బండి సంజయ్ ప్రశ్నించారు. ఇకపై కొత్త రేషన్ కార్డులపై ముఖ్యమంత్రితో పాటు ప్రధానమంత్రి ఫొటో కూడా పెట్టాల్సిందేనని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఉచిత బియ్యం ఎందుకు సరఫరా చేయాలని ప్రశ్నించారు. అవసరమైతే కేంద్రమే నేరుగా పేదలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేసే విషయాన్ని ఆలోచిస్తామని అన్నారు. తామే ముద్రించి ప్రజలకు రేషన్ కార్డులు ఇస్తామని వ్యాఖ్యానించారు.

దావోస్ వేదికగా లక్షల కోట్ల రూపాయల పెట్టబడులపై ఎంవోయూలు జరిగాయంటూ జరుగుతున్న కాంగ్రెస్ చేస్తున్న ప్రచారమంతా హంబక్ అని బండి సంజయ్ కొట్టిపారేశారు. దావోస్ పెట్టుబడులకు సంబంధించి ఎంత మొత్తంలో ఎంవోయూలు జరిగాయి? ఎంత మందికి ఉద్యోగాలిస్తామన్నారనే విషయాలపై శ్వేతపత్రం విడుదల



చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల దృష్టిని మరల్చిందుకే దావోస్ పెట్టుబడుల జాతర పేరుతో ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించకపోవడంతో పేదలకు వైద్యం అందక చస్తున్నా పట్టించుకోవడం లేదని అన్నారు. పెండింగ్ బిల్లులు రాక మాజీ సర్పంచులు ఆత్మహత్య చేసుకుంటున్నా స్పందించడం లేదని అన్నారు.

### ఎన్నికలు ఎప్పుడు జరిగినా కరీంనగర్ కార్పోరేషన్‌ను బీజేపీ సొంతం చేసుకుంటుందని ధీమా

ఎన్నికలు ఎప్పుడు జరిగినా కరీంనగర్ కార్పోరేషన్‌ను బీజేపీ సొంతం చేసుకుంటుందన్నారు. కేంద్రం నుంచి నిధులు తెచ్చినా గత పదేళ్లలో ఏనాడూ బీఆర్ఎస్ నేతలు తనను పిలవలేదన్నారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టుకు తాను నిధులు తీసుకువస్తే... బీఆర్ఎస్ వాళ్లు పనులు ప్రారంభించారని విమర్శించారు. కరీంనగర్ కోసం తాను ఎంత కష్టపడినప్పటికీ ఏనాడూ ప్రభుత్వ కార్యక్రమాలకు పిలువలేదని ఆరోపించారు. మోదీ ప్రభుత్వ అందించిన నిధులతోనే కరీంనగర్ అభివృద్ధి జరిగిందన్నారు. ఈ విషయం ప్రజలకు కూడా అర్థమైందన్నారు. బీఆర్ఎస్ పాలనలో అవినీతి, అక్రమాలకు అంతులేకుండా పోయిందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా మాజీ సీఎం కేసీఆర్ అడుగుజాడల్లోనే నడుస్తున్నారని ఎద్దేవా చేశారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలపై గులాబీ మౌనం

-మొదటిపేజీ తరువాయి

చేయడం లేదని గానీ చెప్పడం లేదుఅటు బీజేపీ, కాంగ్రెస్ మాత్రం గ్రౌండ్ వర్క్ చేస్తున్నాయి. ఒక్క బీఆర్ఎస్ పార్టీనే క్షేత్రస్థాయిలో వర్క్ చేయడం లేదనే టాక్ ఉంది. ఈ ఎన్నికల్లో పోటీ చేయడానికి కరీంనగర్ మాజీ మేయర్ రవీందర్ సింగ్ ఆసక్తి చూపిస్తున్నారు. కానీ.. అధినేత నుంచి ఎలాంటి ఆదేశాలు రాకపోవడంతో.. సైలెంట్‌గా ఉంటున్నారు. బీజేపీ ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించగా.. కాంగ్రెస్ నుంచి పోటీ చేసేందుకు అభ్యర్థులు క్యూకడుతున్నారు. ఈ నేపథ్యంలో అసలు కేసీఆర్ ఎందుకు మౌనంగా ఉంటున్నారనే చర్చ పార్టీలో జరుగుతోంది.అయితే.. ఈ ఎన్నికల ప్రభావం త్వరలో జరగబోయే స్థానిక సంస్థలపై ఎన్నికలపై పడుతుం దనే చర్చ బీఆర్ఎస్‌లో జరుగుతోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒకవేళ ఓడిపోతే.. పంచాయతీ ఎన్నికలపై ప్రభావం చూపి.. ఆశించిన ఫలితాలు రావని గులాబీ బాస్ ఆలోచిస్తున్నట్టు నేతలు చెబుతున్నారు. కానీ.. అసలు పోటీ చేయకపోతే అస్త్ర సన్యాసం చేసినట్టు అవుతుందని కేసీఆర్ వద్ద కొందరు నేతలు అన్నట్టు తెలిసింది.ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయకపోతే క్యాడర్‌కు తప్పుడు సంకేతాలు వెళ్లే అవకాశం ఉందని.. బీఆర్ఎస్ సీనియర్ నేత ఒకరు చెప్పారు. ఇప్పటికే ఎమ్మెల్యేలు చేజారిపోతున్నారు. పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున గెలిచినా పార్టీలో ఉంటారనే గ్యారంటీ లేదు. అభివృద్ధి కోసమంటూ అధికార పార్టీలో చాలామంది చేరతారు. ఇవన్నీ తెలిసినా కేసీఆర్ ఈ ఎన్నికపై ఎందుకు మౌనంగా ఉంటున్నారో అర్థం కావడం లేదని కారు పార్టీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు.ఇప్పటికిప్పుడు ఎన్నికలు వచ్చినా 100 ఎమ్మెల్యే సీట్లు గెలుస్తామని కేటీఆర్ గట్టిగా చెప్పారు. కానీ ఈ ఎన్నికపై ఎందుకు భయపడుతున్నారని కాంగ్రెస్, బీజేపీ ప్రశ్నిస్తున్నాయి. ఈ ఎన్నికల్లో పోటీ చేస్తే.. బీఆర్ఎస్ పట్టు ప్రజల్లో ఎలా ఉందో తెలుస్తుంది. పోటీ చేయకపోతే బీఆర్ఎస్ భయపడిందని రాజకీయ ప్రత్యర్థులు ప్రచారం చేస్తారు. అప్పుడు క్యాడర్‌లో నమ్మకం సన్నగిల్లుతుంది. ఇది పార్టీకి మరింత ప్రమాదం.ఫలితాలు ఎలా వచ్చినా పర్లేదు.. పోటీ చేయాలని మెజార్టీ నేతలు కేసీఆర్ వద్ద అన్నట్టు తెలిసింది. ఫలితాలు ఆశించిన స్థాయిలో వస్తే.. శ్రేణుల్లో ఊపు వస్తుంది. మరింత గట్టి ఫైట్ చేయొచ్చు అనే అభిప్రాయాలు వ్యక్తం చేసినట్టు సమాచారం. ఒకవేళ ఆశించిన స్థాయిలో ఫలితాలు రాకపోతే.. లోపం ఎక్కడుందో సరిచేసుకునే అవకాశం ఉంటుందని నేతలు అన్నట్టు తెలిసింది. అయినా కేసీఆర్ మాత్రం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. చూడాలి మరి గులాబీ దళపతి ఏ నిర్ణయం తీసుకుంటారో.

## సంఘర్షణ మన రైతులకు కొత్త కాదు..

# మోసం కాంగ్రెస్ పార్టీకి కొత్తకాదు

-మొదటిపేజీ తరువాయి

పాలనలో దగా పడ్డ వ్యవసాయ రంగాన్ని పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో, కేసీఆర్ సారథ్యంలో రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ, సాగునీళ్లు, ఉచితంగా 24 గంటల కరంటు, వంద శాతం పంటల కొనుగోళ్లతో ఆత్మస్థైర్యం నింపి అన్నదాతకు వెన్నెముకగా నిలిస్తే ఏడాది కాంగ్రెస్ పాలనలో మళ్లీ తిరోగమనం మొదలయింది అని కేటీఆర్ పేర్కొన్నారు.

అన్నదాతలారా ఆత్మహత్యలు సమస్యకు పరిష్కారం కాదు. నాగలి ఎప్పుడూ ఒంటరి కాదు.. నాగలి ఈ దేశపు భవిష్యత్తు అని కేటీఆర్ తెలిపారు. జోడెద్దుల మాదిరిగా బీఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుంది అని స్పష్టం చేశారు. ఆదిలాబాద్ జిల్లా హత్నూర్, వర్తమన్నూర్ గ్రామ రైతు నర్సయ్య రుణమాఫీ కాలేదని ఆత్మహత్య చేసుకోవడం బాధాకరం అని కేటీఆర్ పేర్కొన్నారు.

### కల్యాణలక్ష్మి పథకాన్ని.. వడ్డీ వసూలు స్కీంగా మార్చడానికి సిగ్గులేదా..? రేవంత్‌ను నిలదీసిన కేటీఆర్

తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా



ప్రారంభించిన కల్యాణలక్ష్మి పథకం కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురవుతోంది. క్రాప్ లోన్ కింద కల్యాణలక్ష్మి సొమ్మును జమ చేశారు. ఇలా పాత బాకీల కింద బ్యాంకు అధికారులు కల్యాణసొమ్మును జమ చేస్తుండడంతో ఆడబిడ్డల తల్లులు బోరుమంటున్నారు. ఇదేం ప్రభుత్వం అంటూ.. కాంగ్రెస్ పాలనపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. రేవంత్ రెడ్డికి మా ఉసురు తప్పక తగులతదని శాపనార్థాలు పెడుతున్నారు. క్రాప్ లోన్ కింద కల్యాణలక్ష్మి నగదును జమ చేసుకున్న ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఆడబిడ్డ పెళ్లి చెయ్యడం కష్టం కావొద్దని.. కేసీఆర్ తీసుకొచ్చిన కల్యాణలక్ష్మి పథకాన్ని.. వడ్డీ వసూలు స్కీంగా మార్చడానికి సిగ్గులేదా? అంటూ రేవంత్ రెడ్డిపై కేటీఆర్ మండిపడ్డారు. వచ్చిన కల్యాణలక్ష్మి లక్ష రూపాయలలో 60 వేలు బ్యాంకుకి.40 వేలు లబ్ధిదారునికా? అని ప్రశ్నించారు. నువ్వు నడిపేది ప్రభుత్వమా? రికవరీ ఏజెన్సీనా? అందరికీ రెండు లక్షల పంట రుణ మాఫీ చేశామని బాకాలు కొడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పాలి.. సోంబాయి కన్నీటికి కారణం ఎవరు అని! తనకు రావాల్సిన కల్యాణలక్ష్మి డబ్బులులో 60 వేలు ఎందుకు గుంజుకున్నారు అని! తులం బంగారం అన్నారు, ఆఖరికి కల్యాణలక్ష్మి డబ్బులులో కూడా కొర్రీలు పెడుతున్నారు! దందాలు వసూళు మాత్రమే తెలిసిన రేవంత్‌కి ఒక చిన్న సలహా! కనీసం ఆడపిల్ల పెళ్లి డబ్బుల జోలికి పోవద్దు అనే సోయి కూడా లేదా..? ఇది వినడానికే అసహ్యంగా ఉంది! అని కేటీఆర్ పేర్కొన్నారు.

# తెలంగాణలో నేడే నాలుగు పథకాలు ప్రారంభం

**హైదరాబాద్ :** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన వెంటనే పేదలకు సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు సన్నాహకాలు చేస్తోంది. ఇప్పటికే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు, గృహ లక్ష్మీ (ఉచిత విద్యుత్), రూ.500 గ్యాస్ సిలిండర్‌తో పాటు ఆరోగ్యశ్రీ సాయాన్ని రూ.10 లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. త్వరలోనే మరో నాలుగు పథకాలను తీసుకువచ్చేందుకు రంగం సిద్ధం చేసింది తెలంగాణ సర్కార్. అందులో ప్రధానమైనవి కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకం. ఈ పథకాల అమలుకు ముహూర్తం కూడా ఫిక్స్ అయ్యింది. ఇక ముఖ్య మైన నాలుగు పథకాల అమలు జరిగే తేదీ రానే వచ్చేసింది. రేపే (జనవరి 26) తెలంగాణ సర్కార్ ఆ పథకాలను ప్రారంభించేందుకు సర్వం సిద్ధం చేసింది. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాలను ప్రారంభించనున్నారు. ఇందుకోసం ఇప్పటికే గ్రామసభలు, సర్వేలు నిర్వహించిన సర్కార్.. అర్హులైన ప్రతీఒక్కరికీ పథకాలు అమలు జరిగేలా చర్యలు తీసుకుంది. అలాగే ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరంగా



కొనసాగుతుందని ఇప్పటికే మంత్రులు స్పష్టం చేశారు.

**కొత్త రేషన్ కార్డులు**

తెలంగాణ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డులకు మోక్షం లభించింది. జనవరి 26న కొత్త రేషన్ కార్డులను అర్హులకు జారీ చేయనుంది సర్కార్. పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో కొత్త రేషన్ కార్డులను జారీ చేయనున్నారు. ఇందు కోసం ఈనెల 21 నుంచి 24 వరకు గ్రామ సభల్లో కొత్త రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది సర్కార్. దీంతో అనేక మంది కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీటితో పాటు పాత రేషన్ కార్డు మార్పులు, చేర్పులు కూడా చేయనున్నారు. దరఖాస్తులను పరిశీలించిన అనంతరం అర్హులైన అందరికీ ఆహార భద్రతా కార్డులను అందించనుంది సర్కార్.

**రైతు భరోసా**

ఈనెల 26 నుంచి తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు రైతు భరోసా అందించాలని సర్కార్ నిర్ణయించింది. సాగుకు అనుకూలమైన భూములకు మాత్రమే పెట్టబడి సాయం కింద ఏడాదికి ఒక్కో ఎకరానికి రూ.12 వేలు అందించనుంది. ఇందుకోసం ఈనెల 20 వరకు సర్వే నిర్వహించిన అధికారులు.. సాగుకు అనుకూలం కాని భూముల లిస్టును గ్రామ పంచాయతీల్లో ఉంచారు. ఈనెల 26న అంటే రేపు రైతు భరోసాకు అర్హులైన వారి ఖాతాల్లోకి డబ్బులు జమకానున్నాయి.

**ఇందిరమ్మ ఆత్మీయ భరోసా**

రాష్ట్రంలో భూమి లేని రైతు కూలీలకు ఏడాదికి రెండు విడతల్లో రూ.12 వేలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్క గుంట కూడా భూమి లేని నిరుపేదలు ఈ పథకానికి అర్హులుగా ఉండనున్నారు. ఈ పథకం కూడా జనవరి 26 నుంచి మొదలు కానుంది.

**ఇందిరమ్మ ఇళ్ల పథకం..**

గణతంత్ర దినోత్సవం (జనవరి 26) రోజు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించనుంది తెలంగాణ సర్కార్. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం మొత్తం 80.54 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కోసం క్షేత్రస్థాయిలో సర్వేలు నిర్వహించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల కోసం 10.72 లక్షల దరఖాస్తులు రాగా.. ఇప్పటి వరకు 7.80 లక్షల దరఖాస్తుల ప్రక్రియ పూర్తయినట్లు తెలుస్తోంది. మిగిలిన దరఖాస్తుల పరిశీలనకు మరో వారం రోజు సమయం పట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కోసం పలు విడతల్లో రూ.5 లక్షలు ఇవ్వనుంది తెలంగాణ సర్కార్.

## ఏ ఒక్కరికీ అన్యాయం జరగకూడదు

-మొదటిపేజీ తరువాయి

అలాగని అనర్హులకు లబ్ది చేస్తే సహించేది లేదన్నారు. లక్షల్లో దరఖాస్తులు రావడంతో జనవరి 26 నుంచి మార్చి వరకు లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇవ్వాలన్నారు.

**కుట్టుమిషన్లు పంపిణీ**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పాలనలో తన మార్క్ చూపిస్తున్నారు. ఇటీవల ట్రాన్స్‌జెండర్స్‌కు పోలీసు శాఖలో ట్రాఫిక్ అసిస్టెంట్స్ గా వారు గౌరవప్రదంగా జీవించేలా నిర్ణయం తీసుకున్నారు. తాజాగా మహిళా సాధికారిత దిశగా అడుగులు వేస్తున్నారు. వారికి ఆర్థిక చేయూత అందించేందుకు రకరకాల స్కీమ్స్ అమలు చేస్తోన్న రేవంత్ రెడ్డి సర్కార్.. మరో కొత్త పథకాన్ని ప్రవేశపెట్టబోతుంది. మహిళలంతా వారి కాళ్ల మీద వారు నిలబడాలన్న ఉద్దేశంతో అందరికీ ఉపాధి కల్పించే బాధ్యత తీసుకుంది. ఇందులో భాగంగానే.. తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఇందిరమ్మ మహిళా శక్తి స్కీమ్ కింద.. మైనారిటీ వర్గాలకు చెంది అర్హత ఉన్న మహిళలకు.. ఫ్రీగా కుట్టు మిషన్లను ఇవ్వనున్నారు. అర్హులైన వారు నేరుగా.. ష్టబిబిజూబ://బిణనీఎఎఎబ.ఇ-ణణ.ణనీల.తిని కి వెళ్లి అప్లై చేసుకోవచ్చు.అక్కడ ఓపెన్ అయిన ఫారంలో పేరు, రేషన్ కార్డు డిటైల్స్, సంవత్సర ఆదాయం, ఆధార్ నంబర్, పెళ్లి వివరాలు, మొబైల్ నెంబర్, మతం, టైలరింగ్ ట్రైనింగ్ వివరాలు, చదువు వంటి వివరాలు ఫిల్ చేయాలి. ఆ తర్వాత అడ్రెస్ కూడా పూర్తిగా నింపాలి. సంబంధిత సర్టిఫికెట్లు కూడా జత చేయాలి. ముస్లిం, సిక్కు, పార్సీ, బౌద్ధ, జైనులు లాంటి మతాలకు చెందిన మైనార్టీ మహిళలకు ఈ పథకం వర్తిస్తుంది.

## ఆయన బతికే ఉన్నారు..



-మొదటిపేజీ తరువాయి

ఈ ఎన్‌కౌంటర్‌లో బడే చొక్కారావు అలియాస్ దామోదర్ చనిపోలేదని ప్రకటించింది. ఈ మేరకు మావోయిస్టు పార్టీ లేఖ విడుదల చేసింది. సౌత్ జోన్ కమిటీ కార్యదర్శి సోమ్ తేర్ సమత పేరుతో లేఖ విడుదల చేశారు. పోలీసులు కావాలనే ఫేక్ లెటర్ క్రియేట్ చేశారని మావోయిస్టు పార్టీ ఆరోపించింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఎనిమిది మంది మరణించారని వెల్లడించింది. వారిలో నలుగురు మావోయిస్టులు కాగా మరో నలుగురు గ్రామస్తులు ఉన్నారని తెలిపింది. ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర, రాష్ట్ర బలగాలు అరాచకం సృష్టిస్తున్నాయని మావోయిస్టు పార్టీ పేర్కొంది. జనవరి 16,17వ తేదీల్లో 8వేల మంది భద్రతా బలగాలతో 4 గ్రామాలపై పోలీసులు దాడులకు పాల్పడ్డారని చెప్పింది. జనాల్లో అయోమయం సృష్టించేందుకు పోలీసులు ప్రయత్నం చేశారని విమర్శించింది. పోలీసులు బూటకపు ప్రకటనలు చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. దామోదర్, ఇతర సహచరులు క్షేమంగా ఉన్నారని స్పష్టం చేసింది. అయితే ఇటీవల దామోదర్ తన సహచరులకు ఫోన్ చేసి క్షేమంగా ఉన్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. అయితే దామోదర్ క్షేమంగా ఉన్నారని మొదటగా ఏబీఎన్ చెప్పిన విషయం తెలిసిందే.

## గ్యాలంటరీ అవార్డులు ప్రకటించిన కేంద్ర హోం శాఖ

**తెలంగాణ నుంచి ఇద్దరు అధికారులకు పోలీస్ మెడల్స్, మరో 12 మందికి ఉత్తమ సేవా పథకాలు**

**మొత్తం 942 మందికి ఎంపిక**




ఢిల్లీ: జనవరి 26న భారత 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్యాలంటరీ మెడల్స్‌ను కేంద్ర హోం శాఖ ప్రకటించింది. పోలీసు, ఫైర్, హోంగార్డ్స్, సివిల్ డిఫెన్స్, కరక్షనల్ సర్వీసులకు గ్యాలంటరీ అవార్డులను అందజేస్తున్నట్లు ప్రకటన చేసింది. మొత్తం 942 మందికి ఎంపిక చేసినట్లు తెలిపింది. 95 మందికి గ్యాలంటరీ మెడల్స్, 101 మందికి రాష్ట్రపతి సేవా పథకం, 746 మందికి ఉత్తమ సేవా పథకం, గ్యాలంటరీ మెడల్స్ పొందిన 95 మందిలో 28 మంది మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలవారు కాగా... మరో 28 మంది జమ్ముకశ్మీర్‌లో పనిచేసినవారు ఉన్నారు.

తెలంగాణ నుంచి ఇద్దరు అధికారులకు పోలీస్ మెడల్స్, మరో 12 మందికి ఉత్తమ సేవా పథకాలు కేంద్ర హోం శాఖ అందజేయనుంది. కమిషనర్ విక్రంసింగ్ మన్, ఎస్పీ మెట్టు మాణిక్‌రాజ్‌కు గ్యాలంటరీ మెడల్స్ సాధించిన వారిలో ఉన్నారు. సీబీఐ జాయింట్ డైరెక్టర్ దాట్ల శ్రీనివాసవర్మకు పోలీసు మెడల్స్ ప్రకటించింది. తెలంగాణ నుంచి ఉత్తమ పోలీసు సేవా పథకం పొందిన వారిలో ఐజీ కార్తికేయ, ఎస్పీ అన్నల ముత్యంరెడ్డి, డిప్యూటీ కమిషనర్ కమాల్ల రాంకుమార్, డిప్యూటీ కమిషనర్ మహమ్మద్ ఫజ్లుర్ రహమాన్, డీఎస్పీ కోటపాటి వెంకట రమణ, డీఎస్పీ అన్ను వేణుగోపాల్, ఏఎస్ఐ రణ్‌వీర్ సింగ్ ఠాకూర్, ఏఎస్ఐ పీటర్ జోసెఫ్ బహదూర్, ఇన్‌స్పెక్టర్ నిరంజన్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ విదత్యా పాథ్యా నాయక్, హెడ్ కానిస్టేబుల్ ఎండీ అయూబ్ ఖాన్ ఉన్నారు.

## అన్నదాతల ఆత్మహత్యలకు ఏం సమాధానం చెబుతారు..? రేవంత్‌ను నిలదీసిన హరీశ్‌రావు

**హైదరాబాద్ :** రాష్ట్రంలో అన్నదాతల ఆత్మహత్యలు కొనసాగుతూనే ఉన్నాయి. శనివారం ఉదయం ఆదిలాబాద్ జిల్లాలోని బజార్‌హత్నూర్ మండలం వర్తమన్నూర్‌కు చెందిన మామిళ్ల నర్సయ్య పొలంలో ఉరేసుకున్నాడు. ఈ ఘటనపై మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పందించారు. రైతు మామిళ్ళ నర్సయ్య అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర విచారకరం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే గడిచిన వారం రోజుల్లో నలుగురు రైతులు ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరం. రైతుల మరణ మృదంగం జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ఏం చేస్తున్నట్లు? కాంగ్రెస్ పాలనలో రైతన్నకు భరోసా లేక మనోధైర్యం కోల్పోతున్నడు. అందరికి అన్నం పెట్టే అన్నదాతకు సున్నం పెడుతున్నది కాంగ్రెస్ పార్టీ అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. నమ్మి ఓటేసిన పాపానికి నట్టేట ముంచి, నమ్మక ద్రోహం చేస్తున్నది. రుణమాఫీ పూర్తి చేసినట్లు రంకెలేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. అప్పులు తీర్చలేక బలవన్మరణాలకు పాల్పడుతున్న రైతులకు ఏమని సమాధానం చెబుతారు అని హరీశ్‌రావు నిలదీశారు. రైతుల ఆత్మహత్యలకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలి. ఆ రైతు కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.

# సంపాదకీయం

## కార్పొరేట్ల నిస్సిగ్గు ప్రకటనలు!

ఈ మధ్య కార్పొరేట్ దిగ్గజాలు కొందరు పని గంటలు పెంచాలనే డిమాండ్‌ను బలంగా ముందుకు తెస్తున్నారు. ఈ డిమాండు ఈనాటిది కాదు. పెట్టుబడిదారీ విధానం ప్రాణం పోసుకున్న దగ్గర నుండి పెట్టుబడిదారీ వర్గం నిరంతరం ఈ పని గంటలు పెంచే ప్రయత్నం చేస్తూనే వుంది. కార్మికవర్గం దాన్ని అంతేబలంగా తిప్పి కొట్టి వుండకపోతే, ఈపాటికి వాళ్లు పని దినాలను పూర్తిగా 24 గంటలకు పెంచి వుండేవాళ్లేమో! 24 గంటలా, అని ఆశ్చర్యపోనవసరం లేదు. ఎందుకంటే, చరిత్రలో వాళ్లు పని గంటలను పెంచుకున్న తీరును చూస్తే, వాళ్ల దురాశకు హద్దులుండవని మనకు అర్థమౌతుంది. ఇంగ్లాండులో ఫాక్టరీ ఇన్‌స్పెక్టర్ల నివేదికలు చూస్తే, మార్క్స్‌కే ఆశ్చర్యం కలిగింది. అక్కడ పని గంటలు 13,14,15 అట్లా హనుమంతుని తోకలా 16,17,18 గంటల వరకు పెరుగుతూ పోయాయి. ఇంకా ముందుకు పోవాలనే వాళ్ల కోరిక. కాని పోలేక పోయారు. కారణం, వున్నది రోజుకు 24 గంటలే. వాటిలో 18 పోతే, ఇక మిగిలేది ఆరు గంటలు మాత్రమే. ఆ ఆరు గంటల్లో ఉదయాన్నే నెరవేర్చాల్సిన కాలకృత్యాలు, వంట, రెండుసార్లు తిండి, పిల్లలను సముదాయించటం, నిద్రపోవటం- ఇవన్నీ సాధ్యమా? అసాధ్యమనే, మనం అనుకుంటాం. అయినా, రాజు తల్చుకుంటే, దెబ్బలకు కొదవా, అన్నట్లు పెట్టుబడిదార్లు తలచుకుంటే జరగంది ఏముంటుంది? వాళ్లు అనుకున్నారు, కార్మికులు అన్నిటినీ ఆ ఆరుగంటల్లోనే ముగించారు. కార్మికులను ఫాక్టరీలోనే వుండమన్నారు. అక్కడే తిండి, అక్కడే పడక, అక్కడే సంసారం. అక్కడే అన్నీ ఎట్లా? ఫాక్టరీ ఆవరణలోనే గూళ్లు లాంటి చిన్నచిన్న గదులు కట్టారు. ఒక్కొక్క దాంట్లో, నలుగురైదుగురిని కుక్కారు. అక్కడే ఆడవాళ్లు, అక్కడే మగవాళ్లు, అక్కడే బాల కార్మికుల్లోని మగ పిల్లలు, ఆడ పిల్లలు. అందరూ కలిసే వుంటారు. కలిసే తింటారు. కలిసే నిద్రపోతారు. ఈ క్రమంలో ఎన్ని ఘోరాలు జరుగుతాయో మనం ఊహించగలమా? (ఇదంతా పూర్తిగా అర్థం కావాలంటే మార్క్స్ కాపిటల్ (గ్రంథం చదవాల్సిందే.) ఆ పుట్టే బిడ్డల బాధ్యత ఎవరిది? ఇంత అమానుషత్వానికి, ఇంత దుర్మార్గానికి పాల్పడ గలిగింది, ఒక్క పెట్టుబడిదారీ వర్గమే. వీళ్ల వారసులే ఇప్పటి మన కార్పొరేట్ దిగ్గజాలు. ఆనాడు వాళ్లు ఎందుకు చేశారు ఈదుర్మార్గమంతా? ఆ 18 గంటలు పని చేయించుకుని గరిష్ట లాభాలను గుంజటానికే. వారి సంపదలు పెంచుకోటానికే, కదా! ఈ పరిస్థితిని ఇట్లాగే ఎల్లకాలం కొనసాగించాలని వారు కలలు కన్నారు. కాని, అది వారి పేరాసే, అని తరువాత రుజువైంది. పని గంటల తగ్గింపు కోసం పోరాటం మొదట 1866లో చికాగో నగరంలో జరిగింది. దానిమీద ప్రభుత్వం కాల్పులు జరిపింది. ఆరుగురు కార్మికులు ఆ పోరాటంలో నేలకొరిగారు. వారి రక్తంతో తడచిన బట్టే ఈనాటి మన ఎర్రజెండా. కార్మికవర్గ పోరాటాలకు అది శాశ్వత చిహ్నంగా నిలిచిపోయింది. ఐరోపాలో జరిగిన పునరుజ్జీవనోద్యమం తరువాత పెట్టుబడిదారీ విధానం బాగా బలపడింది. ఇటు కార్మికవర్గం, అటు బూర్జువావర్గం రెండూ కూడా బలపడ్డాయి. కార్మికవర్గం ఆరోజుల్లో వేతనాల పెంపు, పని గంటల తగ్గింపు కోసం రాజీలేని పోరాటాలు నిర్వహించింది. దానికి మార్క్సిస్టు సిద్ధాంతం తోడవడంతో అది మరింత బలపడింది. అనేక ఐరోపా దేశాల్లో జరిగిన కార్మికవర్గపోరాటాలు తిరుగుబాటు రూపం కూడా తీసుకున్నాయి. సామ్రాజ్యవాదుల మధ్య జరిగిన మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో కార్మిక వర్గ నాయకత్వాన రష్యాలో సోషలిస్టు రాజ్యం ఏర్పడింది. రెండవ ప్రపంచ యుద్ధంలో అదే కార్మికవర్గాల నాయకత్వాన అనేక ఐరోపా దేశాల్లో సోషలిస్టు రాజ్యాలు ఏర్పడ్డాయి. మరికొన్ని ఐరోపా దేశాల్లో సోషల్ డెమోక్రాట్ల నాయకత్వాన పురోగామి ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. ఈ కాలంలో పెట్టుబడిదారీ శక్తులు బలహీన పడటం, సోషలిస్టు శక్తులు బలపడటం మనం చూస్తాము. ఈ పోరాటాల్లో, అంటే పని గంటలు, వేతనాల కోసం జరిగిన పోరాటాలతో పాటు జరిగిన తిరుగుబాట్లు, యుద్ధాలు, విప్లవాల్లో కష్టజీవుల రక్తం ఏరులై పారింది. రష్యాలో సోషలిస్టు వ్యవస్థను కాపాడుకోటానికి ఫాసిస్టు జర్మనీ (హిట్లర్)కి వ్యతిరేకంగా జరిగిన రెండవ ప్రపంచ యుద్ధంలో ఒక్క రష్యాలోనే నాలుగు కోట్ల మంది కష్ట జీవులు ప్రాణత్యాగం చేశారు. ఇట్లా అనేక పోరాటాల్లో కోట్లాది మంది ఛిందించిన రక్తం ఫలితంగానే 18 గంటల పనిదినం క్రమ క్రమంగా తగ్గి, అది ఎనిమిది గంటలకు చేరింది. ఈ పోరాటాల ఫలితంగానే బూర్జువా ప్రభుత్వాలు కూడా సంక్షేమ పథకాలను అమలు జరపక తప్పని పరిస్థితి ఏర్పడింది. అలాంటి రాజ్యాల్నే సంక్షేమ రాజ్యాలంటున్నాము. ఇన్ని త్యాగాలతో సాధించిన 8 గంటల పని దినాన్ని మన కష్టజీవులు అంత తేలిగ్గా వదులుకుంటారా? ఈ సందర్భంగా మరొక విషయం కూడా ప్రస్తావించాలి. మన కార్పొరేటు దిగ్గజాలు పని గంటలు పెంచమని ఎందుకు డిమాండు చేస్తున్నాయి? తమ సంపదలు పెంచుకోటానికే, కదా! దానధర్మాలు చేయటానికి కాదు, కదా! దానధర్మాలు చేసేవాళ్లు ప్రభుత్వ ఖజానాలు కొల్లగొడతారా? కాని జరిగిందేమిటి? మన ప్రధాని నరేంద్ర మోడీ అంబానీ, అదానీల లాంటి కార్పొరేట్ దిగ్గజాల బ్యాంకు అప్పులు పదహారు లక్షల కోట్ల రూపాయలు రద్దు చేశాడు. ఇది అప్పనంగా ప్రజాధనాన్ని వాళ్లకు దోచిపెట్టటమే కదా! ఇలా ప్రభుత్వాలు ప్రజా ధనాన్ని, వనరులను పాలక వర్గాలకు దోచి పెడతాయి కాబట్టే వారి ఆస్తులు రాకెట్ స్పీడుతో మిలియన్లు, బిలియన్లు, ట్రిలియన్లకు పెరుగుతూ వుంటాయి. లక్షల కోట్లలో కార్పొరేట్లకు అప్పులు రద్దు చేసిన మోడీ రైతుల అప్పులను ఎందుకు మాఫీ చేయడు? అంబానీ ఆస్తి 8,37,810 కోట్ల రూపాయలు, ఆదానీ ఆస్తి 7,02,960 కోట్ల రూపాయలు. సాధారణ వ్యవసాయ కార్మికుని సగటు ఆస్తి 2 లక్షల రూపాయలు వాళ్లేమో లక్షల కోట్లలో వుంటారు. వీళ్లేమో వట్టి లక్షల్లో మాత్రమే వుంటారు. ఈదిగ్గజాల ఆస్తి వ్యవసాయ కార్మికుల ఆస్తుల కంటే నాలుగు కోట్ల రెట్లు ఎక్కువ. ఆకాశానికి భూమికి వున్నంత తేడా. వీళ్ల వ్యవహారం ఇంకా బాగా అర్థం కావాలంటే, వాళ్ల దినసరి ఆదాయాలు కూడా పరిశీలించాలి. అదానీ ఆదాయం రోజుకు 1600 కోట్ల రూపాయలు. వ్యవసాయ కార్మికుని దినసరి సగటు ఆదాయం కేవలం 33 రూపాయలు. దేశంలో ఇంత దరిద్రం వుంది కాబట్టే ఆకలి సూచీలో మనదేశం 105వ స్థానంలో వుంది. (లెక్కలు తీసిన మొత్తం దేశాలు 121). మన చుట్టూ వున్న దేశాలు- చైనా, బంగ్లాదేశ్, నేపాల్, భూటాన్ మన కంటే బాగా మెరుగైన స్థానాల్లోనే వున్నాయి. మనతోపాటు, మన స్థాయిలో వున్నది ఒక్క పాకిస్థాన్ మాత్రమే. ఆకలిసూచీ మాత్రమే కాదు. మనదేశంలో అవసరమైన పోషకాలందక పిల్లలు గిడసబారి పోతున్నారు. మనదేశంలో వున్న దరిద్రాన్ని చూసి ఈ రిపోర్టు తయారు చేసిన పరిశోధకులు ఆందోళన వెలిబుచ్చారు. దేశంలో ఇంత దరిద్రం ఎందుకున్నట్లు? కారణం, సంపన్నుల దగ్గర మేరు పర్వతాల్లా సంపదలు పోగు పడడమే. వాళ్ల దగ్గర వున్న సంపదలను కొంతవరకు తగ్గిస్తే దానితో పేదలు కొంతవరకు తేరుకో గలుగుతారు. సంపదలు పోగుపడటానికి కారణం, దోపిడీయేనని అందరికి తెలిసిందే. బ్రిటీష్‌వాళ్లు మనదేశాన్ని పాలిస్తున్న కాలంలో అనేక కరువులు సంభవించాయి. కోట్లాది మంది కరువువాత పడ్డారు. ఒక్క బెంగాల్ కరువులోనే 44 లక్షల మంది చనిపోయారు. బ్రిటీష్‌వాళ్ల దోపిడీయే మన కరువులకు కారణమని ఆనాటి మన మేధావులు కరెక్టుగానే చెప్పారు. బ్రిటీష్‌వాళ్లు పరోక్షంగానైనా దాన్ని అంగీక రించారు. కాబట్టే వాళ్లు మన నదులకు ఆనకట్టలు కట్టి రైతులకు సాగునీరందించారు. ఆ విధంగా ధాన్యం ఉత్పత్తిని పెంచి కరువుల తీవ్రతను తగ్గించారు. అట్లాగే మూడవ ప్రపంచ దేశాల దారిద్ర్యానికి సామ్రాజ్యవాదులు పోగేసుకుంటున్న సంపదలు కారణం కావా? అయినప్పుడు ఈ కార్పొరేట్ల దగ్గర పోగుపడ్డ సంపదలే మనదేశంలో దరిద్రానికి కారణమవుతాయి. కదా! అట్లాగే ఇప్పుడు మనదేశంలో తాండవిస్తున్న దరిద్రానికి ఈ బడా కార్పొరేట్లే కారణం. కాబట్టి ఈ పరిస్థితికి సంబంధించి వాళ్ల స్పందన కనీసం బ్రిటీష్ పాలకుల స్థాయిలోనైనా వుండాలి, కదా? కాని వాళ్లు దానికి సిద్ధం కాకపోగా మరింతగా ఆస్తులు పోగేసుకోటానికి పని గంటలు పెంచమని నిర్లజ్జగా డిమాండు చేస్తున్నారు. ఎంత దురాశ? ఎంత అమానుషం? అయినా కోట్లాది మంది కష్టజీవుల బలిదానంతో సిద్ధించిన ఈ 8 గంటల పనిదినాన్ని నేటి కష్టజీవులు అంత తేలిగ్గా వదులు కుంటారా? కనీస మద్దతు ధర కోసం లక్షలాది రైతాంగం సంవత్సరాల తరబడి ఎండనక, వాననక, చలి అనక సాగిస్తున్న సమరశీల పోరాటాన్ని మనం చూస్తూనే వున్నాం.


# జాతి ఐక్యతకు దోహదకారి హిందీ




భారత జాతీయోద్యమంలో అఖిల భారతాన్ని జాగృతం చేసి, ఏక తాటిపై నడిపి, హిందీ భాష ఆనాడు దోహద పడిందనే భావనతో గాంధీజీ స్ఫూర్తితో, 1949 సెప్టెంబరు 14న రాజ్యాంగంలోని 351 వ అధికరణం 8వ షెడ్యూల్‌లో హిందీని జాతీయ భాషగా గుర్తిస్తూ పొందు పరిచారు. ఈ నిర్ణయాన్ని 1950 జనవరి 26 న అమల్లోకి వచ్చిన భారత రాజ్యాంగం ఆమోదించింది. అలా ప్రతి ఏటా నుండి సెప్టెంబర్ 14వ తేదీని "హిందీ దివస్" (రాష్ట్ర భాషా దినోత్సవం)గా, జనవరి 26ను "అధికార భాషగా స్వీకరించిన దినం"గా గుర్తించడం జరుగు తున్నది. ప్రశంసలు పొందిన భారతీయ పండితుడు, చరిత్రకారుడు, వేదాంత వేత్త, సాహితీ వేత్త, హిందీ పండితుడు, సర్వోదయ కార్యకర్త, గాంధేయ వాది, పాత్రికేయుడు, రాజకీయ నాయకుడు, సంస్కృత భాషపై సాధికారికత కలిగిన, బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన బీయాహర్ రాజేంద్ర సింహా, 1949 సెప్టెంబర్ 14 న తన 50 వ పుట్టిన రోజున, హిందీని అధికారిక భాషగా స్వీకరించిన తరువాత వారి ప్రయత్నాలు ఫలించాయి. ఈ మేరకు హిందీకి అనుకూలంగా బియాహర్ రాజేంద్ర సింహాతో పాటు హజారీ ప్రసాద్ ద్వివేది, కాకా కలేల్కర్, మైథిలి శరణ్ గుప్త్, సేథ్ గోవింద్ దాస్ చేసిన కృషికి కృతజ్ఞతలు తెలుపుతూ భారత రాజ్యాంగ సభ భారత దేశ రిపబ్లిక్ యొక్క రెండు అధికారిక భాషలలో దేవనాగరి లిపిలో వ్రాయబడిన ఒకటిగా హిందీని రాజ్యాంగ సభ ఆమోదంతో స్వీకరించింది. 1949 సెప్టెంబరు 14వ తేదీన హిందీని జాతీయ భాషగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించగా, ఈ నిర్ణయం 1950 జనవరి 26 న అమల్లోకి వచ్చిన భారత రాజ్యాంగం ఆమోదించింది. భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 343 ప్రకారం, దేవనాగరి లిపిలో వ్రాసిన హిందీని అధికారిక భాషగా స్వీకరించారు. మొత్తం మీద, భారత దేశంలో 22 షెడ్యూల్డ్ భాషలు ఉన్నాయి, వాటిలో రెండు అధికారికంగా యూనియన్ స్థాయిలో ఉపయోగించబడతాయి: హిందీ, ఇంగ్లీష్. అధికారిక భాష హిందీ దేవనాగరిక లిపి నుంచి రూపొందించబడింది. ఈ భాష ఇండో యూరోపియన్ భాష సంతతికి సంబంధించిన ఇండో-ఆర్యన్ శాఖకు చెందినది. హిందీ అంటే "పర్షియన్ కానుక" అని అర్థం. హిందీ" మరియు "హిందూ" అనే పదాలు పాత పర్షియన్ కు చెందినవి, ఇవి "సింధు నది"ని సూచించే సంస్కృత పేరు సింధు నుండి వచ్చాయి. దీని అర్థం " హింద్ (భారత దేశం) యొక్క లేదా చెందినది". హిందీ భాష చాలా వరకూ సంస్కృతం నుంచి గ్రహించ బడినది. అయితే కాలక్రమంలో ఉత్తర భారత దేశం లోని ముస్లిం ప్రభావం వల్ల పర్షియన్, అరబిక్, టర్కిష్ పదాలు హిందీలో చేరి ఉర్దూ భాష ఆవిర్భవించింది. మనం శుద్ధ హిందీ(ప్యూర్ హిందీ) భాషను రేడియోలలో, టి.వి. వార్తలలో వినవచ్చు. ప్రస్తుతం చలామణిలో ఉన్న హిందీ భాష చాలా వరకూ సులభతరం చేయ బడింది. ఉత్తర భారతదేశంలో ఇస్లామిక్ పరిపాలన వచ్చిన తరువాత, పాత హిందీ పెర్షియన్, అరబిక్ నుండి అనేక రుణ పదాలను సంపాదించింది. ఇది హిందూస్థానీ అభివృద్ధికి దారి తీసింది. అవధి మరియు బ్రజ్ భాష వంటి సాహిత్య ప్రామాణీకరణ ద్వారా హిందీ బెల్ట్ యొక్క వివిధ మాండలికాలు, భాషలు ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. మొఘల్ కాలం (1800 లు) చివరి భాగంలో భాషా ప్రతిష్టను పొందింది. ఆధునిక హిందీ, దాని సాహిత్య సంప్రదాయం 18 వ శతాబ్దం చివరిలో ఉద్భవించింది. ముందుగా దీనిని ఉత్తర భారత దేశం భాషగా (ప్రస్తుత పాకిస్తాన్‌తో సహా) బ్రిటిష్ వలస వాదులు, స్వదేశీ ప్రజలు స్వీకరించారు. 19 వ శతాబ్దం చివరలో, ఉర్దూ నుండి వేరుగా ఉన్న హిందూస్థానీ యొక్క ప్రామాణిక రూపంగా హిందీని మరింత అభివృద్ధి చేసే ఉద్యమం ఏర్పడింది. జాతిపిత మహాత్మా గాంధీ కూడా దేశంలో ఐక్యతను తీసుకు రావడానికి ఈ భాషనే వాడేవారు. ఈ భాషను "లాంగ్వేజ్ ఆఫ్ యూనిటి" అనేవారు. 9 రాష్ట్రాల్లో, 3 కేంద్రపాలిత ప్రాంతాలలో అధికార భాష కాగా, 3 రాష్ట్రాల అదనపు అధికార భాష. బీహార్, ఛత్తీస్‌గడ్, గుజరాత్ (అదనపు), హర్యానా, హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, మిజోరం (అదనపు), రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్ (బ్లాక్స్, డివిజన్లు లేదా 10 శాతం కంటే ఎక్కువ జనాభా ఉన్న జిల్లాల్లో) అండమాన్ మరియు నికోబార్ దీవులు, దాద్రా మరియు నగర్ హవేలి, డామన్ దయ్యూ, ఢిల్లీలలో రాజ్య మేలుతోంది. 1954 లో, భారత ప్రభుత్వం హిందీ వ్యాకరణాన్ని సిద్ధం చేయడానికి ఒక కమిటీని ఏర్పాటు చేసిందిబీ కమిటీ నివేదిక 1958 లో "ఎ బేసిక్ గ్రామర్ ఆఫ్ మోడరన్ హిందీ"గా విడుదలైంది. రాతలో ఏక రూపతను తీసుకు రావడానికి, కొన్ని దేవనాగరి అక్షరాల ఆకారాన్ని మెరుగు పరచడానికి, అలాగే ఇతర భాషల నుండి శబ్దాలను వ్యక్తీకరించ డానికి కృషి జరిగింది. ఇతరులు అర్థం చేసు కోవడాన్ని సులభమైన బాష హిందీ ఒక్కటేనని గుర్తు చేశారు. ప్రపంచంలోని చాలా దేశాలలో హిందీ భాష మాట్లాడుతారు. భారత దేశం వెలుపల, హిందీ మాట్లాడేవారు నేపాల్ లో 8 మిలియన్లు, యూ.ఎస్.ఏ లో 8,63,077, మారిషస్ లో 4,50,170బీ ఫిజీలో 3,80,000బీ దక్షిణాఫ్రికాలో 2,50,292బీ సురినామ్‌లో 1,50,000బీ ఉగాండాలో 1,00,000బీ యునైటెడ్ కింగ్‌డమ్‌లో 45,800బీ న్యూజిలాండ్‌లో 20వేలు, జర్మనీలో 20వేలు, ట్రినిడాడ్ మరియు టొబాగోలో 26వేలు, సింగపూర్‌లో 3 వేలు, మారిషస్, ట్రినిడాడ్, అమెరికా, దక్షిణాఫ్రికా, న్యూజిల్యాండ్ వంటి చాలా దేశాలలో ఇప్పటికీ హిందీ ముఖ్య భాషగా ఉంది. ఆసియా వెలుపల, భోజ్‌పురి, బిహారీ భాషలు, ఫిజియన్ మరియు ఇంగ్లీష్ ప్రభావంతో అవధి భాష (తూర్పు హిందీ మాండలికం) ఫిజీలో మాట్లాడ బడుతోంది. ఇది ఫిజీలో 1997 రాజ్యాంగం ప్రకారం "హిందుస్తానీ" గా పిలువబడే అధికారిక భాష. అయితే 2013 ఫిజి రాజ్యాంగంలో దీనిని "ఫిజి హిందీ" అని పిలుస్తారు. ఫిజీలో 3.8 లక్షల మంది మాట్లాడు తున్నారు. 2011 నేపాల్ జనాభా లెక్కల ప్రకారం నేపాల్‌లో సుమారు 77,569 మంది హిందీని మొదటి భాషగా, ఇంకా 1,225,950 మంది రెండవ భాషగా మాట్లాడతారు. దక్షిణాఫ్రికాలో రక్షిత భాషగా, రాజ్యాంగం ప్రకారం,దక్షిణాఫ్రికా భాషా బోర్డు ఇతర భాషలతో పాటు హిందీ పట్ల గౌరవాన్ని ప్రోత్సహిస్తున్నది. ఉర్దూ మాట్లాడే చాలా మంది పాకిస్తానీయులకు హిందీ అర్థం చేసుకోవడం చాలా సులభం. ఇది హిందీ మాదిరిగానే హిందూస్థానీ భాష యొక్క ప్రామాణిక రిజిస్టర్‌బీ ఆధునిక హిందీ నేడు 250 మిలియన్లకు పైగా ప్రజలకు మొదటి భాషగా, 1.8 బిలియన్ల ప్రజలు మాట్లాడే భాషగా ఉంది. అంటే దేశంలో 1/8 వ ప్రజలు ఉపయోగించే భాషగా, దేశాన్ని ఏకం చేసే భాషగా హిందీ గుర్తించ బడుతోంది. జాతీయ భాషగా వర్ధిల్లుతోంది. హిందీ నేర్చు కోవడానికి చాలామంది ప్రాధాన్యత ఇస్తున్నారు. ఆర్టికల్ 351 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు తమకు నచ్చిన భాషలో పని చేయడానికి స్వేచ్ఛను కలిగి ఉన్నాయి. స్థానికేతర హిందీ మాట్లాడే వారిపై బలవంతపు రుద్దడానికి విస్తృతమైన ప్రతిఘటన, ముఖ్యంగా దక్షిణ భారత దేశంలో (తమిళనాడు వంటివి) 1963 అధికారిక భాషల చట్టం ఆమోదించడానికి దారితీసింది. ప్రపంచం లోనే ఎక్కువగా మాట్లాడే భాషలలో ఒకటిగా హిందీ భాషకు ప్రత్యేక గుర్తింపు ఉండడం గమనార్హం. అయితే మాతృభాషపై ఉన్న మమకారముతో సంబంధిత రాష్ట్రాలలో ప్రతివారికి విద్యా విధానాలు అందాలంటే తప్పని సరిగా మాతృభాష లోనే చదువు కోవాలి. విభిన్న భాషలు ఉన్న భారత దేశములో ఒకరి భావావేశాలు మరొకరు అర్ధము చేసు కునేందుకు ఒక కనీస ఉమ్మడి భాష అవసరము ఎంతైనా ఉంది. ప్రపంచ దేశాల ప్రజలతో సంభాషించేందుకు ఇంగ్లీష్ కు ఉన్న ప్రాముఖ్యత మరియే ఇతర భాషకు లేదు. ఇంగ్లీష్ నేర్చుకోవడం తప్పనిసరి అవుతున్నది. ఈ విధంగా హిందీయేతర ప్రాంతాలలో మూడు భాషలు నేర్చుకోవడం కష్టతరము, ఇబ్బందులకు హేతువు అవుతుంది. కనుక హిందీని తప్పనిసరిగా నేర్చుకోమని బలవంత పెట్టకూడ దనేది విద్యావేత్తల అభిప్రాయం. నరేంద్ర మోడీ ప్రభుత్వం అందుకే ప్రాథమిక దశలో విద్యార్థులకు మాతృ భాషలో విద్య నేర్చుకునే విషయంపై ప్రధానంగా దృష్టి నిలిపింది.

# రాజ్యాంగ మూలప్రతి రూపకర్త

బెనెగల్ నరసింహా రావు భారత దేశంలో దాదాపు తెర మరుగైన వ్యక్తి, కనుమరుగైన పేరు. బి.ఎన్.రావుగా నాడు సుపరిచితులయిన ఆయన భారత రాజ్యాంగం రూపొందించిన అసలు వ్యక్తి అని తెలిస్తే ఆశ్చర్యం కలుగక మానదు. రాజ్యాంగ ముసాయిదా కమిటీ అధ్యక్షులుగా బాబా సాహెబ్ ఎన్నుకోబడిన సందర్భంలో ఆయన అన్న మాటలు.. "షెడ్యూల్డ్ కులాల ప్రయోజనాలను కాపాడుకోవడం అనే ఒకే ఒక్క తలంపుతో వచ్చిన నాకు రాజ్యాంగ అసెంబ్లీలో ఇటువంటి మరింత బాధ్యతాయుతమ్కెన అధికారం చేపట్టమని నాకు అప్పగించారు. రాజ్యాంగ అసెంబ్లీ నన్ను డ్రాఫ్టింగ్ కమిటీకి సభ్యుడిగా నన్ను ఎన్నుకున్నప్పుడు నేను చాలా ఆశ్చర్య పోయాను. అలాగే అంతకు మించి నేను ముసాయిదా కమిటీకి ఛైర్మన్ గా ఎన్నుకో బడినప్పుడు మరింత ఆశ్చర్యపడ్డాను. ఎందుకంటే అప్పటికే డ్రాఫ్టింగ్ కమిటీలో నాకన్నా మెరుగ్కెన, మరింత సమర్థవంతుల్కెన వారుండటం. అలాగే... "నాకు ఇచ్చిన క్రెడిట్ నిజంగా నాకు చెందినది కాదు. ఇది కొంతవరకు రాజ్యాంగ అసెంబ్లీకి రాజ్యాంగ సలహాదారు సర్ బిఎన్ రావుకు చెందినది, వారు ముసాయిదా కమిటీ పరిశీలన కోసం రాజ్యాంగం యొక్క కఠినమైన ముసాయిదాను సిద్ధం చేశారు". అని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 25 నవంబర్ 1949 న రాజ్యాంగ అసెంబ్లీలో తన ముగింపు ప్రసంగంలో పేర్కొన డాన్ని బట్టి నరసింహా రావు ప్రతిభ, గొప్పతనం స్పష్టం అవుతున్నది. రాజ్యాంగ అసెంబ్లీ అధ్యక్షుడు డా. బాబు రాజేంద్ర ప్రసాద్ గారు కూడా రాజ్యాంగ సంతకం రోజున బి.ఎన్.రావు కృషిని కీర్తిస్తూ చేసిన ప్రస్తావన రావు ప్రతిభను తేటతెల్లం చేస్తున్నది. 1887 ఫిబ్రవరి 26న సంప్రదాయ బ్రాహ్మణ మేధావుల కుటుంబంలో మంగళూరులో జన్మించి, సివిల్ సర్వీసెస్, న్యాయ శాస్త్ర పారంగ తునిగా పేరెన్నిక గని, బ్రిటిష్ ఇండియాలో న్యాయ మూర్తిగా పని చేసి, అపార అనుభవం గడించి, 1947 లో బర్మా మరియు 1950 లో భారతదేశం యొక్క రాజ్యాంగాలను రూపొందించడంలో ప్రధాన పాత్ర పోషించారు. నరసింహా రావు (26 ఫిబ్రవరి 1887 - 30 నవంబర్ 1953) 1950 నుండి 1952 వరకు ఐక్యరాజ్య సమితి భద్రతా మండలికి అధ్యక్షునిగా ఉన్నారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (1950%-%52) లో భారత ప్రతినిధిగా, అధ్యక్షుడిగా పని చేశారు. కొంతకాలం (1944-45) జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర మంత్రిగా పనిచేశారు . ఫిబ్రవరి 1952 నుండి మరణించే వరకు, హేగ్‌లోని అంతర్జాతీయ న్యాయస్థాన న్యాయమూర్తిగా పనిచేశారు. తూర్పు బెంగాల్ లోని అనేక జిల్లాల్లో న్యాయమూర్తిగా పనిచేశారు. 1925 లో, అస్సాం ప్రభుత్వం ప్రావిన్షియల్ కౌన్సిల్ కార్యదర్శిగా సుమారు ఎనిమిది సంవత్సరాలు ఈ పదవిలో పనిచేశారు. ఈ విధులతో పాటు, సైమన్ కమిషన్‌కు ఆర్థిక సహాయం కోసం మెమోరాండాను రూపొందించడం విషయంలో అస్సాం ప్రభుత్వానికి సహకరించారు. వాటర్స్ కమిషన్ అధ్యక్షుడిగా పనిచేశారు. కలకత్తా హైకోర్టులో న్యాయమూర్తిగా పనిచేశారు. జమ్మూ కాశ్మీర్ రాచరిక ప్రధాన మంత్రిగా ఉంటూ, 1945 లో అప్పటి కాశ్మీర్ మహారాజాతో విభేదాలను అనుసరించి ఆయన ఈ పదవికి రాజీనామా చేశారు. సంస్కరణల కార్యాలయంలో ఉండటానికి మరియు రాజ్యాంగ మరియు సమాఖ్య సమస్యలపై పనిచేయడానికి ఇష్టపడగా, గవర్నర్ జనరల్ కార్యాలయంలో కార్యదర్శిగా నియమించ బడ్డారు., రాజ్యాంగ సంస్కరణలపై పనిచేశారు. రావు 1946 లో రాజ్యాంగ అసెంబ్లీకి రాజ్యాంగ సలహాదా రుగా నియుక్తులు అయినారు. రాజ్యాంగ ముసాయిదా రాజ్యాంగంపై చర్చలో నిమగ్నమై ఉండగా, హైదరాబాద్ నిజాం మరియు భారత ప్రభుత్వాల మధ్య జరిగిన వివాదంలో ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి జోక్యం చేసుకోగలదా అనే ప్రశ్నపై సంక్షిప్త సమాచారం సిద్ధం చేయడానికి రావు పనిచేశారు. 1946 లో భారత రాజ్యాంగాన్ని రూపొందిం చడంలో రాజ్యాంగ సభకు రాజ్యాంగ సలహాదారుగా బిఎన్ రావు నియమించ బడ్డారు. ఫిబ్రవరి 1948 లో దాని ప్రారంభ ముసాయిదాను సిద్ధం చేశారు. ఇట్టి ముసాయిదాను 26 నవంబర్ 1949 న భారత రాజ్యాంగ సభ చర్చించింది, సవరించింది మరియు చివరకు స్వీకరించింది. భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో తన పరిశోధనలో భాగంగా, 1946లో, ఆయన యుఎస్, కెనడా, ఐర్లాండ్ మరియు యునైటెడ్ కింగ్‌డమ్‌లలో పర్యటించారు, అక్కడ రాజ్యాంగ చట్టంపై న్యాయ మూర్తులు, పండితులు మరియు అధికారులతో వ్యక్తిగత సంప్రదింపులు జరిపారు. ఇతరులలో, అమెరికన్ సుప్రీంకోర్టు జస్టిస్ ఫెలిక్స్ ఫ్రాంక్‌ఫర్టర్‌ను కలిశారు. రాజ్యాంగ సలహాదారుగా అయన తయారుచేసిన ముసాయిదా అక్టోబర్ 1947 లో సమర్పించ బడింది. ఇతరదేశాల యొక్క రాజ్యాంగాలప్కె తనకు గల విస్తృత పరిజ్ఞానంతోఅలాగే మన దేశంలోని పరిస్థితులప్కె తనకు గల అపార అధికార నైపుణ్యం తో పాటు తన స్వంత పరిపాలనా అనుభవము రంగరించి తన బాధ్యతను సక్రమంగా నెరవేర్చారు రావు. ఈ ముసాయిదాతో పాటు, రాజ్యాంగ అసెంబ్లీ ఏర్పాటు చేసిన వివిధ ఇతర కమిటీలు ప్రతిపాదించినవి పరిగణనలోకి తీసుకోబడ్డాయి. బిఆర్ అంబేద్కర్ అధ్యక్షతన 1947 ఆగస్టు 29 న ముసాయిదా కమిటీని ఏర్పాటు చేసిన రాజ్యాంగ అసెంబ్లీ తీర్మానం, "రాజ్యాంగ సలహాదారుగా రావు తయారుచేసిన రాజ్యాంగం యొక్క ముసాయిదాను పరిశీలించడానికి, అప్పటికే అసెంబ్లీలో తీసుకున్న నిర్ణయాలను అమలులోకి తెచ్చేందుకు, దానికి సంబంధించిన అన్ని విషయాలను చేర్చడానికి లేదా మార్చుటకు చర్యలు చేపట్టడం జరిగింది. ముసాయిదా కమిటీ మొదటి ముసాయిదాను 1948 ఫిబ్రవరిలో ప్రచురించింది. ముసాయిదాపై చర్చించడానికి, సవరణలను ప్రతిపాదించడానికి భారత ప్రజలకు ఎనిమిది నెలల సమయం ఇవ్వబడింది. ప్రజల వ్యాఖ్యలు, విమర్శలు మరియు సలహాల వెలుగులో, బిఆర్ అంబేద్కర్ 4 నవంబర్ 1948 న (మొదటి పఠనం) తర్వాత రెండవ పఠనం నిబంధన పరిశీలనకు ఒక సంవత్సరం పట్టింది. మూడు చిత్తుప్రతులు మరియు మూడు రీడింగుల తరువాత, రాజ్యాంగం 26 నవంబర్ 1949 న ఆమోదించినట్లు ప్రకటించబడింది. ఇక బి.ఎన్. రావే స్వయంగా రాజ్యాంగపు మొదటి విడతగా 243 ఆర్టికల్స్ (వర్గాలు) వ్రాసి రాజ్యాంగ రచనా కమిటీకి అందజేశారు. ఆ కమిటీ సభ్యులు కలసి రావు ప్రాథమికంగా రూపొందించిన 243 ఆర్టికల్స్‌ను 315గా రూపొందించారు. చివరకి 2473 సవరణల తరువాత ప్రస్తుత రాజ్యాంగం యొక్క చివరి రూపం మొత్తం 395 నిబంధనలతో సంతరించుకుని తుది రూపు దాల్చింది. రాజ్యాంగ సలహాదారుగా బి.ఎన్.రావు తయారు చేసిన అసలు ప్రతి (ఒరిజినల్ డ్రాఫ్టింగ్) ఆధారంగానే రాజ్యాంగ రచనా కమిటీ రాజ్యాంగాన్ని తయారు చేసిందని, మార్పులు, చేర్పులు, సవరణలతో రెండవ పఠన దశలో అసెంబ్లీచే ఆమోదింప బడిందని స్పష్టం అవుతున్నది.



# క్రిటికల్ మినరల్స్ మైనింగ్ రంగంలో సింగరేణికి పూర్తి సహకారం

**అగ్ని ధార న్యూస్. మందమర్రి మండలం జనవరి 25.:** ఐఐటీ హైదరాబాద్ మేథో విజ్ఞానాన్ని, సాంకేతికతను అందించేందుకు సంసిద్ధంసింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ తో ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ బి.ఎస్.మూర్తిసింగరేణి భవన్, జనవరి 25, 2025బొగ్గు మైనింగ్ రంగంలో సుదీర్ఘ అనుభవం ఉన్న సింగరేణి కాలరీస్ లిథియం లాంటి క్రిటికల్ మినరల్స్ రంగంలోకి ప్రవేశించాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశించిన నేపథ్యంలో ఆ దిశగా ప్రయత్నాలను ముమ్మరం చేస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సమక్షంలో ఇటీవల ఐఐటీ హైదరాబాద్ తో కీలక ఒప్పందం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఒప్పందానికి కొనసాగింపుగా శనివారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ బి.ఎస్.మూర్తి నేతృత్వంలో ప్రొఫెసర్ల బృందం సింగరేణి సీఎండీ ,ఎన్.బలరామ్ నేతృత్వంలో డైరెక్టర్లు, సీనియర్ మైనింగ్ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమైంది.క్రిటికల్ మినరల్స్ రంగంలోకి ప్రవేశించేందుకు సింగరేణి చేస్తున్న ప్రయత్నాలకు హైదరాబాద్ ఐఐటీ పూర్తి సహకారం అందిస్తుందని ఆ సంస్థ డైరెక్టర్, బి.ఎస్.మూర్తి ఈ సందర్భంగా పేర్కొన్నారు. భవిష్యత్లో బొగ్గు ఉత్పత్తిలోనే కాకుండా క్రిటికల్ మినరల్స్ మైనింగ్,




ప్రాసెసింగ్లోనూ సింగరేణిని దేశంలో అగ్రగామి సంస్థగా తీర్చిదిద్దేందుకు మేథో విజ్ఞానాన్ని, సాంకేతిక సహకారాన్ని అందిస్తుందని ఆయన తెలిపారు. ఈ సమావేశం లో క్రిటికల్ మినరల్స్ మైనింగ్ రంగంలో సంయుక్త పరిశోధన, అభివృద్ధి ప్రాజెక్టులపై చర్చ జరిగింది.రిన్యూవబుల్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ వెహికిల్స్, ఎలక్ట్రానిక్స్ తయారీలో క్రిటికల్ మినరల్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయని బిఎస్.మూర్తి తెలిపారు. హరిత ఇంధనాన్ని ప్రోత్సహించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవడంలో క్రిటికల్ మినరల్స్ మైనింగ్ది కీలక పాత్ర అన్నారు.ఐఐటీ హైదరాబాద్లో నిపుణులు ఈ రంగంలో ఇప్పటికే పరిశోధనలు చేస్తున్నారని, ఆస్ట్రేలియాలోని ప్రముఖ యూనివర్సిటీలైన మోనాష్, సిడ్నీలోని న్యూ సౌత్ వేల్స్ యూనివర్సిటీలతో ప్రత్యేక ఒప్పందం ఉందని చెప్పారు. సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ.. సింగరేణితో మేథో విజ్ఞానాన్ని పంచుకోవడానికి ఐఐటీ హైదరాబాద్ ముందుకు రావడం అభినందనీయమన్నారు. త్వరలోనే క్రిటికల్ మినరల్స్ పై సింగరేణి అధికారులకు అవగాహన కల్పించేందుకు ఐఐటీ హైదరాబాద్ నిపుణుల ఆధ్వర్యంలో ప్రత్యేక వర్క్షాప్ను నిర్వహిస్తామన్నారు. డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు , జి.వెంకటేశ్వరరెడ్డి, సింగరేణి భవన్ నుంచి జీఎం (కో ఆర్డినేషన్) ఎస్.డి.ఎం.సుభానీ, క్రిటికల్ మినరల్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, నిపుణులు, సందీప్ హామిల్టన్, ఐఐటీ హైదరాబాద్ నుంచి ప్రొఫెసర్ నరసింహ, అసిస్టెంట్ ప్రొఫెసర్ అశోక్ కామరాజు తదితరులు పాల్గొన్నారు.

# వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.. జాతీయ ఓటరు దినోత్సవం

**అగ్ని ధార న్యూస్. మందమర్రి మండలం జనవరి 25.:** 15 వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్.ఓటు హక్కును వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేసిన వాకర్స్. తేదీ: 25.01.2025 శనివారం రోజున మంచిర్యాల జిల్లా కేంద్రంలోని వాకర్స్ రీడింగ్ రూమ్ ఆవరణలో రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.. 15 వ, జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... మీ పురోగతి, మీ సంక్షేమం,మీ సంతోషం కోసం ఎన్నికల్లో ఓటు వేయడంలో ఎప్పుడు విఫలం కావద్దని. ప్రజాస్వామ్య వ్యవస్థలో పాలకులను నిర్దేశించేది ఓటరే అని అభివృద్ధి వైపు పయనించాలన్న,సరైన పాలకులను ఎన్నుకోవాలన్నా ఓటరు చేతిలోనే ఉంది అని,స్థానిక సంస్థలు,




అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో ప్రలోభాలకు గురికాకుండా ప్రతి ఓటరు ఓటు హక్కు ను వినియోగించుకుంటే, దేశ భవిష్యత్తు నిర్దేశించే హస్తం అవుతుందని, నేడు జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా.. మేము ప్రలోభాలకు గురికాకుండా మందు విందులకు దూరంగా ఉంటూ, అభివృద్ధి సంక్షేమం కొరకు నిస్వార్థంగా ప్రజాసేవ చేసే వారికి మేము ఓట్లు వేస్తామని ఈ సందర్భంగా వాకర్స్ సభ్యులు ప్రతిజ్ఞ చేసినారు.మీ ఓటు మీ భద్రత,మీ బాధ్యత, మీ ఓటు మీ హక్కు మీ వాక్కు మీ ఓటు అవినీతిపై వేటు, అభివృద్ధికి చోటు మీరు వేసే ఓటు చూపుడు వేలుతో తరతరాలను మారుస్తుంది నేడే ఓటరుగా పేరును నమోదు చేసుకోండి అని అన్నారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు సలహాదారులు మరియు వాకర్స్ పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధం



**ప్రతి ఓటరు తన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలి**


**సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్**

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** ప్రజాస్వామ్య దేశంలో ఓటు మనకు ఉన్న బలమైన ఆయుధమని, కుల మత వర్గ భేదం అనేది లేకుండా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేందుకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కృషి ఎంతో ఉందని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. ఈ మేరకు శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని సమతా సైనిక దళ్ ఆధ్వర్యంలో ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలో సమావేశం నిర్వహించారు. ఈ ఈ సమావేశంలో పాల్గొన్న మార్షల్ దుర్గం నగేష్ ఓటు యొక్క ప్రాముఖ్యతను తెలిపారు. మన దేశంలో కులం, మతం, ప్రాంతం, వర్గం, భాష, పేదరికం, ధనికులు అనే అంతరం లేకుండా అందరికీ సమానంగా ఓటు హక్కును కల్పించడం జరిగిందని అన్నారు. భారత దేశ భవిష్యత్తు ఖచ్చితంగా ఓటరు చేతిలో ఉంటుందని, దీనిని ఎన్నికల సందర్భంగా పారదర్శకంగా వినియోగించు కొని మంచి పరిపాలన అందించే వారిని ఎన్నుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి సమతా సైనిక దళ్ సభ్యులు చీమల ఆనంద్, చీదురు వసంతరావు, మాధర వేణి మధు, దుర్గం వెంకట నరసయ్య తదితరులు, పాల్గొన్నారు.

# 139వ నగర సంకీర్తన కార్యక్రమం

## హరే క్రిష్ణ మేమెంటో ఆధ్వర్యంలో

**అగ్నిధారన్యూస్ (సంగారెడ్డి) జిల్లా** జహీరాబాద్ పట్టణం లో హరేకృష్ణ మెమోంటో ఆధ్వర్యంలో 26 జనవరి ఆధివారం రోజు పట్టణం లోని శివాలయం ప్రాంగణం వద్ద 139వ నగరసంకీర్తన కార్యక్రమం నిర్వహించనున్నట్టు డా వినోద్ ప్రభు తెలిపారు, హరేకృష్ణ మహా మంత్రాన్ని 108 సార్లు జపించిన అనంతరం రాంనగర్ చౌరస్తా ఎన్టీఆర్ విగ్రహం దగ్గర నుండి రాంనగర్ పుర వీధుల్లో శ్రీ



కృష్ణుడి కీర్తనలు ఆలపిస్తూ శోభాయాత్ర జరుగుతుందన్నారు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు ..

# బాలికలను సంరక్షించడం సామాజిక బాధ్యత



**ఎన్ఎఫ్ఐ డబ్ల్యు నేతలు**

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** బాలికలను సంరక్షించటం విద్యాబుద్ధులు నేర్పి భవిష్యత్తు అందించటం సామాజిక బాధ్యతగా భావించాలని భారత జాతీయ మహిళా సమాఖ్య(ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ) ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు కళావతమ్మ, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కృష్ణవేణి, గీత అన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం నేపథ్యంలో ఎన్ఎఫ్ఐ డబ్ల్యు ఆధ్వర్యంలో శనివారం వనపర్తి జిల్లా ఆఫీసులో కృష్ణవేణి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. మన వ్యవస్థలో మగ పిల్లలు ఎక్కువ, ఆడపిల్లలు తక్కువ అనే అభిప్రాయం ఉందని తొలగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.మగ పిల్లలతో సమానంగా అన్ని వృత్తుల్లో ఉద్యోగాల్లో ఆడపిల్లలు సత్తా చాటుతున్నారు. వంట ఇంటి నుంచి అంతరిక్షం వెళ్లే దాకా మహిళలు ఎదిగారన్నారు. సర్పంచ్ నుంచి ప్రధానమంత్రి వరకు రాణించి పాలనలో తమ ముద్ర వేస్తున్నారన్నారు. విద్యలో ఉద్యోగంలో పురుషులకు మహిళలు తీసిపోవటం లేదన్నారు. తమ కుటుంబాల్లో ఆడపిల్లలు పుట్టకూడదని నూటికి 90 శాతం కోరుకుంటున్నారన్నారు. ఆడపిల్లకుచదువు, పెళ్లి భారంగా పలువురు భావిస్తున్నారన్నారు. మగ పిల్లల కంటే ఆడపిల్లల సంఖ్య తగ్గి మగ పిల్లలకు ఈడు దాటిన పెళ్లిళ్లు కాని పరిస్థితి సమాజంలో ఉందన్నారు. ఈ పరిస్థితిపై తల్లిదండ్రులు కళ్ళు తెరవాలి అన్నారు. దురదృష్టవశాత్తు బాలికల హత్యలు, అత్యాచారాలు,వేధింపులు, అణచివేత కొనసాగుతున్నయని అరికట్టేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషి సరిపోవటం లేదన్నారు. సమాజం బాధ్యత తీసుకోవాలని కోరారు. మహిళా సంఘం పక్షాన తల్లిదండ్రులను చైతన్యవంతం చేయాలని కోరారు. నాయకులు కళావతమ్మ, జయమ్మ, భూమిక, శిరీష, జయశ్రీ, పద్మ, జ్యోతి, దేవమ్మ, నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు సిద్ధం అవుతున్న అధికారులు

**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** తెలంగాణ రాష్ట్రములో గ్రామపంచాయతీ, మున్సిపాలిటీలకు జరగబోతున్న ఎన్నికలకు సంబంధించిన ఓటర్ జాబితా 373241 ఓటర్ జాబితా తయారైనట్లు,ఈ మొత్తం ఓటర్లకంటే 20%బ్యాలెట్ పత్రాలను అదనంగా ముద్రించడమైనదని, పాలమూరు జిల్లా కేంద్రంలోని శ్రీరామ ప్రింటింగ్ ప్రెస్ నందు ముద్రించబడిన ఈ బ్యాలెట్ పేపర్లు వనపర్తి జిల్లా ఇంటిగ్రేటెడ్ సముదాయంలో భద్రపరచడమైనదని వనపర్తి డి ఎల్ పి ఓ పల్లా రఘునాథ్ రెడ్డి సమాచారం తెలిపారు.

# సింగరేణి భవన్ సందర్శకుల గ్యాలరీలో రాజ్యాంగ ప్రతి ఏర్పాటు



**అగ్ని ధార న్యూస్. మందమర్రి మండలం జనవరి 25.:** మన రాజ్యాంగమే మన బలం.. అందరం గౌరవించుకోవాలి.సింగరేణి భవన్ సందర్శకుల గ్యాలరీలో రాజ్యాంగ ప్రతి ఏర్పాటు కార్యక్రమంలో.. సీ.ఎం.డీ ఎన్.బలరామ్సింగరేణి భవన్, జనవరి, 25, 202576వ గణతంత్ర దినోత్సవం నేపథ్యంలో.. భారత రాజ్యాంగం పట్ల ప్రతీ ఒక్కరికీ అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో, హైదరాబాద్ సింగరేణి భవన్ లోని సందర్శకుల గ్యాలరీలో రాజ్యాంగ ప్రతిని పొందుపరచడం జరిగింది. దీన్ని సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మన దేశంలో రాజ్యాంగమే సర్వ శక్తివంతమైనదని, అదే ప్రజలందరి బలమన్నారు. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా.. అందరికీ రాజ్యాంగం పట్ల అవగాహన కలిగించాలన్న ఉద్దేశంతోనే రాజ్యాంగ ప్రతిని సింగరేణి భవన్ లోని సందర్శకుల గ్యాలరీలో పొందుపరిచినట్లు వివరించారు. భారత దేశానికి పటిష్టమైన రాజ్యాంగాన్ని ఇచ్చిన మహనీయులను ఎప్పుడూ స్మరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం(కో ఆర్డినేషన్) ఎస్డి.ఎం.సుభానీ, జీఎం(మార్కెటింగ్) డి.రవి ప్రసాద్, సింగరేణి భవన్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# మందమర్రి ఏరియా ఉత్తమ అధికారిగా..

**అగ్ని ధార న్యూస్. మందమర్రి మండలం జనవరి 25. :** 76వ,గణతంత్ర దినోత్సవం లో భాగంగా..మందమర్రి ఏరియ ఉత్తమ అధికారిగా కొక్కుల శంకర్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఇంజనీర్, కె.కె-5 మందమర్రి ఎన్నిక కాబడ్డారు. వీరికి కొత్తగూడెంలో ప్రకాశం స్టేడియంలో జరుగు గణతంత్ర దినోత్సవ వేడుకలలో సీ&ఎం.డి బలరాం చేతుల మీదుగా.. ప్రశంసా పత్రం, బహుమతి ప్రధానం చేయబడును.

# మందమర్రిలో జాతీయ ఓటర్ల దినోత్సవం.!



**అగ్ని ధార న్యూస్. మందమర్రి జనవరి 25:** మందమర్రి మున్సిపాలిటీ 18 వ వార్డు ఒర్రెగడ ప్రాంతంలో.. జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా, కాంగ్రెస్ పార్టీ పట్టణ యువ నాయకులు ఎండీ, జావిద్ ఖాన్ మాట్లాడుతూ... ఓటు అనేది ప్రతి ఒక్క పౌరుని హక్కు ఓటు తరతరాల గతిని మార్చే అస్త్రం, సామాన్యుడి చేతిలో వజ్రాయుద్ధం.ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, భారతదేశ పౌరులం మనం అందరం ఇది ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో మనదేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను స్వేచ్ఛయుత నిష్పక్షపాత ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామనీ,కులం, మతం, జాతి ,వర్గం, భాష లేదా.. ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వెయ్యాలి అని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో.. బీ ఎల్ ఓ సంధ్య రాణి, భాగ్యలక్ష్మి, వనజ, నాయకులు ఇషాక్, వేముల శ్రీనివాస్, అలువాల వెంకటేష్, శశిధర్, రాజు, వంశీ తదితరులు పాల్గొననున్నారు.

# నిజాలను నిర్భయంగా వెలికి తీయాలి



**బి.వి.ఆర్ ట్రస్ట్ ఛైర్మన్ బూజల వెంకటేశ్వర్ రెడ్డి**

99 టివి 2025క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న పాత్రికేయులు మల్యాల బాలస్వామి,రామకృష్ణా రెడ్డిసమాజంలో జరుగుతున్న అక్రమాలను, అన్యాయాలను నిర్భయంగా వెలికి తీసి ప్రజలకు తెలియజేయాలని ప్రముఖ అడ్వకేట్,బి.వి.ఆర్ ట్రస్ట్ ఛైర్మన్ బూజల వెంకటేశ్వర రెడ్డి అన్నారు.శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని బూజల క్యాంపు కార్యాలయంలో ఆయన చేతుల మీదుగా 99 టీవీ న్యూస్ ఛానల్ నూతన సంవత్సర 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల మన్ననలు పొందిన 99 టీవీ వాస్తవాలను నిర్మొహమాటంగా ప్రజలకు అందించాలన్నారు.ప్రజా సమస్యల పైన వార్తలను అందిస్తున్న 99టీవీ ని అభినందిస్తున్నామని అన్నారు.2024 సంవత్సరాన్నీ పూర్తి చేసుకొని 2025లో అడుగు పెడుతున్న సందర్భంగా 99టీవీ ప్రేక్షకులకు,జిల్లా ప్రజలకు 99టీవీ యాజమాన్యానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వార్త సేకరణలో ముందు బాగాన నిలుస్తున్న 99 టీవీ వనపర్తి జిల్లా ప్రతినిధి నరసింహ రాజ్ ను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో మల్యాల బాలస్వామి, ఎన్టీవీ ఆంజనేయులు,బిగ్ టీవీ అరుణ్,తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తోగేదె మృతి



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ గండీడ్ :** విద్యుత్ షాక్ తగిలి గేదె మృతి చెందిన ఘటన మహబూబ్నగర్ జిల్లా గండీడ్ మండలం సల్కేర్ పేట్ గ్రామంలో శనివారం నాడు చోటుచేసుకుంది బాధిత రైతుతెలిపిన వివరాల ప్రకారం సల్కేర్ పేట్ గ్రామానికి చెందిన రస్మల్లె కృష్ణయ్య కు చెందిన గేదె రోజు మాదిరిగా మేత మేయడానికి వదిలాడు గేదె మేతమేస్తూ పక్కనే ఉన్న ట్రాన్స్ఫార్మర్ దగ్గర కరెంట్ షాక్ కు తగలగానే కిందపడి చనిపో యిందని తెలిపాడు సుమారు 90 వేల విలువ ఉంటుందని తన గేదెతో కుటుంబాన్ని పోషించుకునే వాడినని గేదె చనిపోవడంతో ఉపాధి కోల్పోయానని ప్రభుత్వపరంగా తనను ఆదుకోవాలని బాధిత రైతు కోరాడు

# ప్రజా స్వామ్యం లో ఓటు హక్కు బలమైన ఆయుధం

## జాతీయ ఓటరు దినోత్సవం



**అగ్నిధారన్యూస్ (సంగారెడ్డి) జిల్లా** , జహీరాబాద్ డివిజన్ జహీరాబాద్ పట్టణం లో రెవెన్యూ డివిజన్ అధికారి (ఆర్డిఓ) రాంరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవం ను పురస్కరించుకొని శనివారం రోజు జాతీయ ఓటరు దినోత్సవం ర్యాలిని నిర్వహించారు, అనంతరం ఆర్డిఓ ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులతో కలిసి ఓటరు దినోత్సవం ప్రతిజ్ఞ చేయించారు, 18 సం రాలు నిండిన ప్రతి8 ఒక్కరూ ఓటరు నమోదు ఓటరు నమోదు చేసుకోవాలని ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కు ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు, ఓటరు దినోత్సవం సందర్భంగా 18 సం రాలు నిండిన వారికి ఓటు హక్కు వచ్చేలా కృషి చేసి ఓటరుగా నమోదు చేయించడం అవగాహన కల్పించడం ,రేపటి బావి పౌరులుగా మీ అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే పాలకులు అని ఓటు హక్కు ద్వారా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు ఐదు సం రాలు అధికారం లో ఉంటారు అని , ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా,ప్రజల కోసం పని చేసే ఉత్తములనే ప్రజా ప్రతినిధులు గా ఎన్నుకొని ఓటు హక్కు ను సద్వినియోగం చేసుకోవాలన్నారు , ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు ప్రతిపక్షాలకు లేదు

## విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు





**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** పదేళ్లలో కమాన్ పూర్ మండలంలో ఒక్క డబుల్ బెడ్రూం ఇల్లు, దళిత బంధు ఇవ్వనోల్లు, ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వని బీఆర్ఎస్ నాయకులు.. ప్రజా ప్రభుత్వాన్ని విమర్శించడం చూస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మల్యాల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గడప కృష్ణమూర్తి, దాసరి గట్టయ్య, అబ్దుల్ రఫిక్ లు అన్నారు. శనివారం కమాన్ పూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజల సమక్షంలోనే పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా, అర్హులను ఎంపిక చేయడం కోసం గ్రామ సభలను నిర్వహించడం జరిగిందన్నారు. మీలా దొంగ చాటున జాబితాను తయారు చేయడం లేద న్నారు. ప్రజా ప్రభుత్వం నిర్ణయాలతో ప్రతిపక్షాల మైండ్ బ్లాక్ అయ్యి రాబోయే రోజుల్లో తమ పార్టీ లకు పుట్టగతులు ఉండవని గమనించి ప్రజలను రెచ్చగొట్టి లబ్ధి పొందాలని చూస్తున్నారని విమర్శి ంచారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే మహిళలకు ఉచిత బస్సు, 500 కి గ్యాస్ సిలిండర్, రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడంతో పాటు క్వింటాల్ కు 500 బోనస్ అందించిన చరిత్ర తమ ప్రభుత్వాన్నిదన్నారు. మాది మాటల ప్రభు త్వం కాదు.. చేతల ప్రభుత్వమని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీల నాయకులు చిల్లర రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు సాట్ల గట్టయ్య, మల్యాల చిన్న తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నవార్వాల్ లో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్గండీడ్ :** మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం చిన్నవార్వాల్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం నాడు పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ( పిటిఎం) నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణదేవి ఉపాధ్యాయులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య బి. మల్లేష్,కె. వెంకటయ్య, కె.సికిందర్ మరియు మాజీ ఎస్ఎంసి చైర్మన్ గడ్డమీది శ్రీనివాస్, కొండమోని పవన్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కమాన్ పూర్ లో వైద్య విద్యార్థులు సర్వే.



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** కమాన్ పూర్ మండల కేంద్రంలో గోదావరిఖని సింగరేణి మెడికల్ కాలేజ్ విద్యార్థులు ఇంటింటా సర్వే నిర్వహించారు. దత్తత గ్రామాల్లో భాగంగా ప్రతి ఇంటికి తిరుగుతూ దత్తత తీసుకున్న ఇండ్లలో వారి వివరాలను సేకరించారు. రామగుండం సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ హిమబిందు సింగ్ ఆదేశాల మేరకు కుటుంబ దత్తత కార్యక్రమాన్ని నిర్వహించారు. దీని యొక్క ముఖ్య ఉద్దేశం సమాజంలో ఎన్ని రకాల కుటుంబాలు ఉన్నాయని వారి వార్షికాదాయం వారి యొక్క పిల్లల సంఖ్య వారి యొక్క జీవన స్థితిగతులను తెలుసుకొని పొందుపరిచారు. ఆరోగ్య అలవాట్లు మరియు పరిసరాల పరిశుభ్రత గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. ఏదైనా వైద్య సమస్య ఉన్నచో సంప్రదించాలని వైద్య విద్యార్థులు కోరారు. నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఓ డి డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ కావ్య, ఈ రవీందర్, ఆరోగ్య పర్యవేక్షకులు టి నాగరాజు, కమాన్ పూర్ వైజాగ్ డాక్టర్ సల్మా తదితరులు పాల్గొన్నారు.

# ఓటు మన జన్మ హక్కు.



## తహసిల్దార్ వాసంతి.

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** ఓటు మన జన్మహక్కు అని తహసిల్దార్ ముస్త్యా ల వాసంతి అన్నారు. శనివారం జాతీయ దినోత్సవం సందర్భంగా కమాన్ పూర్ మండల కేంద్రంలో ని జిల్లా పరిషత్ పాఠశాల నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీని నిర్వహించారు. అలాగే అక్కడ విద్యార్థులచే మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన వారు ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేయించుకోవాలని కోరారు. ఓటు హక్కును ప్రతి ఒక్కరూ తప్పకుండా వినియోగించుకోవాలని ప్రభుత్వాల ఏర్పాటులో మనం ఓటు కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీ లలిత ఎంఈఓ విజయ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ సతీష్ ,గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్ ,తోపాటు శ్రీనివాస్ గోస్కుల రజిత, అంగన్వాడీ కార్యకర్తలు కృష్ణకుమారి, భాగ్యలక్ష్మి, కుమారి, తోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీస్ లకు సమాచారం ఇవ్వాలి.



## గోదావరిఖని టూ టౌన్ సిఐ నక్క ప్రసాదరావు.

**అగ్నిధార న్యూస్ కమాన్ పూం :** గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని గోదావరిఖని టూటౌన్ సిఐ నక్క ప్రసాదరావు అన్నారు. శనివారం సాయంత్రం కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామంలో కార్డెన్ %ఽ% సర్చ్ ఎస్సై కొట్టే ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ ప్రసాదరావు మాట్లాడుతూ.. ఉన్నతాధికారుల సూచన మేరకు గ్రామాల్లో కార్డన్ సెర్చ్ చేయడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో తమ ఇండ్ల వద్ద మరియు షాపుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే తక్షణమే పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. వాహనదారులు వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని సూచించారు. అలాగే వాహనదారులు లైసెన్సు తప్పకుండా కలిగి ఉండాలని ఇన్సూరెన్స్ మరియు దానికి సంబంధించిన డాక్యుమెంట్స్ సరిగ్గా ఉంచుకోవాలని అన్నారు. ఏదైనా గ్రామానికి వెళ్తే తప్పకుండా పక్క వారికి సమాచారం ఇవ్వాలని అన్నారు. సైబర్ క్రైమ్ పట్ల జాగ్రత్తగా ఉండాలని ఆన్లైన్ మోసాలతో మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ 2 ఎస్సై రవళి, మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు, ఏఎస్ఐలు బాలాజీ నాయక్, రామలక్ష్మి, సిబ్బంది బాపన్న, మల్లయ్య, శ్రీలత, శంకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి అర్జీ త్రీ మరియు ఏ.పి.ఏ లో ఉత్తమ ఉద్యోగులు.

**అగ్నిధార(రామగిరి మండలం) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామగుండం అర్జీ త్రీ పరిధిలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం అర్జీ త్రీ మరియు అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేయడం జరిగిందని రామగుండం అర్జీ త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. రామగుండం అర్జీ త్రీ ఏరియా నుండి ఉత్తమ అధికారి గా ఓ.సి టూ లో సూపరింటెండింగ్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న టి.నాగేశ్వరరావు,ఉత్తమ సింగరేణియన్ గా ఓ.సి వన్ లో హెడ్ ఓవర్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న డి.తిరుపతిరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా నుండి ఉత్తమ అధికారిగా డిప్యూటీ సూపరింటెండింగ్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న కె.శ్రీకాంత్, ఉత్తమ సింగరేణియన్ గా ఎస్.డి.ఎల్. ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న మేకల రమేష్ ఎంపికయ్యారని తెలిపారు.వీరిని కొత్తగూడెం లోని ప్రకాశం మైదానంలో జరిగే ప్రధాన వేడుకల్లో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ చేతుల మీదుగా సన్మానిస్తారని తెలిపారు.అదే విధంగా రామగుండం అర్జీ త్రీ ఏరియా నుండి ఉత్తమ ఉద్యోగులుగా ఓ.సి వన్ లో ఇ.పి.ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న పి.రాజిరెడ్డి,ఫోర్ మెన్ (మెకానికల్)గా విధులు నిర్వహిస్తున్న బుర్ర రాజు, సి.హెచ్.పి.లో కన్వేయర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న కె.కిషన్, ఓ.సి టూ లో జనరల్ మజ్దూర్(హెమ్)గా విధులు నిర్వహిస్తున్న సత్రం సమ్మయ్య,ఫోర్ మెన్(మెకానికల్) గా విధులు నిర్వహిస్తున్న కత్తుల రాజు,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా నుండి ఫిట్టర్ గా విధులు నిర్వహిస్తున్న ఆకునూరి సుమన్,మల్టీ జాబ్ వర్కర్ గా విధులు నిర్వహిస్తున్న మొహమ్మద్ అజీద్ ఎంపికయ్యారని, వీరిని స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు నిర్వహించనున్న ఏరియా స్థాయి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సన్మానించడం జరుగుతుందని తెలిపారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన ఆర్జీ త్రీ జి.యం

**అగ్నిధార(రామగిరి మండలం):** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామగుండం అర్జీ త్రీ పరిధిలో గల స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో నిర్వహించనున్న 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను రామగుండం అర్జీ త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు పరిశీలించారు.వేడుకలలో భాగంగా నిర్వహించనున్న పరేడ్,ఉత్తమ ఉద్యోగుల సన్మానం,సాంస్కృతిక కార్యక్రమాల కోసం సివిల్, సెక్యూరిటీ,ఎలక్ట్రికల్, పర్సనల్ విభాగాల ఆధ్వర్యంలో చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి పలు సలహాలు, సూచనలు అందించారు. వేడుకల్లో పాల్గొననున్న వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు, సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంతాల ప్రజల కోసం తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నిర్దేశించిన పనులను త్వరితగతిన పూర్తి చేసి వేడుకలు విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్వోటుజియం గుంజపడుగు రఘుపతి, సివిల్ డిజియం రాజేంద్ర కుమార్,పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం,ఏరియా సెక్యూరిటి ఆఫీసర్ షబ్బీరొద్దీన్,ఫారెస్ట్ ఆఫీసర్ కళ్యాణ్, అధికారులు గుర్రం శ్రీహరి, కోల శ్రీనివాస్,రాజేంద్ర ప్రసాద్,ఎలక్ట్రికల్ సూపర్వైజర్ సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# శతాధిక వృద్ధుడికి ఘన నివాళి.

**అగ్నిధార(రామగిరి మండలం):** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామ నివాసి అయిన శతాధిక 106 సంవత్సరాల వృద్ధుడు (మేదరి)ఎనమన గండ్ల రాములు మృతి చెందిన విషయం తెలుసుకొని అదే గ్రామానికి చెందిన రేండ్ల శారద కుమారస్వామి వారి పార్థివ దేహానికి పూల మాలవేసి సంతాపం తెలియ జేశారు.అనంతరం వారు మన ఊరిలో చేసిన సేవలు అమోఘం.వారి జీవితం నుండి చాలా నేర్చు కోవలసిన విషయాలు ఉన్నాయి.వారికున్న దేవుని పట్ల భక్తి భావం, రామాయణ, మహాభారత,భాగవతం సంబంధించిన విషయాలలో మన సంప్రదాయాల విషయంలో జానపదం పాటలలో వారికున్న జ్ఞానం అమోఘం అని కొనియాడరు.వారి కుటుంబ సభ్యులకి అంత్య క్రియల నిమిత్తం 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

# అనారోగ్యంతో చికిత్స పొందుతున్న బాధితులకు ఆర్థిక సహాయం అందజేత

## గిరిజన హక్కుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ ట్రస్ట్ చైర్మన్ దశరథ్ నాయక్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన గురిగళ్ళ శేఖర్ గత కొన్ని రోజులుగా పక్షవాతంతో బాధప డుతున్నాడు. విషయం తెలుసుకున్న రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షు డు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ శేఖర్ ఇంటికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. తదుపరి కడ్తాల్ గ్రామానికి చెందిన వరికుప్పల కృష్ణయ్య కుమార్తె దీపిక గత కొన్ని రోజులుగా మానసిక స్థితి బాగాలేక అనేక ఇబ్బందులకు గురవుతున్న కృష్ణయ్యను పరామర్శించి, వారి కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించగా, కడ్తాల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు, మాజీ ఉప సర్పంచ్ కడారి రామకృష్ణ 10,000 ఆర్థిక సహాయం అందించారు. అలాగే గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో, పిఏసిఎస్ చైర్మన్ వెంకటేష్ మాజీ సర్పంచులు లక్ష్మీ నరసింహారెడ్డి, హరిచంద్ నాయక్, రైతు సమితి అధ్యక్షులు నరసింహ మాజీ డైరెక్టర్ లాయక్ ఆలీ నాయకులు రామచంద్రయ్య వెంకటేష్ పాండు మహేష్ అంజి శ్రీకాంత్ రాజు కర్ణాకర్ సత్యం నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# ప్రారంభమైన శ్రీ ఆభయ ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** ఊరుకొండ మండలం ఉర్కొండ పేట శ్రీ ఆంజనేయస్వామి రథోత్సవం నేటి నుండి ప్రారంభం కానున్నాయి.సింధూర లేపనం లేని ఆంజనేయ స్వామి ఆలయం గురించి తెలుసుకుందాం నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండ పేట గ్రామ శివారులలో వెలిసిన ఆంజనేయస్వామి ఆలయం అతి పురాతనమైనది. కల్వకుర్తి నుంచి మహబూబ్ నగర్ వెళ్లే దారిలో ఉర్కొండకు మూడు కిలోమీటర్ల దూరంలో ఊరుకొండ పేటలోని రెండు కొండల మధ్య వెలిసింది ఈ ఆలయం. ఈ ఆలయానికి చాలా ప్రత్యేకతలు ఉన్నాయి. ఇక్కడ అభయాంజనేయ స్వామి ఆరడుగుల ఎత్తులో కాళిక వచ్చేస్తూ ప్రకాశిస్తూ ఉంటారు. సాధారణంగా హనుమంతుడు అంటే సింధూర లేపనంతో దర్శనమిస్తారు కానీ ఈ ఆలయంలోని ఆంజనేయస్వామి మాత్రం సింధూర లేపనం లేని రూపంతోటే భక్తుల పూజలు అందుకుంటున్నారు. ఆలయానికి తూర్పు దిశలో ఉన్న కొండపై కోనేరు ఉంటుంది. ఈ కోనేటిలో స్నానం చేసి హనుమంతునికి ప్రదర్శనలు చేస్తే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల విశ్వాసం.ఆలయం వెనక భాగంలో సింధూర గణపతి కొలువై ఉన్నారు. సింధూర గణపతిని దర్శించుకున్న తర్వాత ప్రధాన ఆలయంలోకి భక్తులు వెళ్తారు. ఎత్తైన గర్భగుడి విశాలమైన ఆలయ సముదాయం రాజా దర్బార్ ను తలపిస్తుంది. అర్చకులు స్వామివారికి నిత్య పూజలతో పాటు ప్రత్యేక అలంకార్లలో కూడా చేస్తారు.ఉర్కొండ అభయాంజనేయ స్వామి అంటే భక్తులకు కొండంత విశ్వాసం. ఈ ఆలయం యొక్క స్థలపురాణం గురించి తెలుసుకుందాం. భోజరాయుల కాలంలో ఈ ఆలయాన్నిని




ర్మించారు.శివోపాశకులైన బోజరాయులు గట్టు ఇప్పల పల్లి గ్రామంలో పంచలింగలను ప్రతిష్టించారు, ఆంజనేయ స్వామి విగ్రహాన్ని కూడా ప్రతిష్టించాలి అనుకున్నారు అందుకు ఊరు కొండ పేట సమీపంలోని కొండపై ఉన్న శిలను అభయాం జనేయ స్వామి విగ్రహంగా మలిచారు. ఆ విగ్రహాన్ని తరలించే క్రమంలో కొండ కింద బస చేశారు రాత్రి కలలో సాక్షాత్తు హనుమంతుడే ప్రత్యక్షమై తన విగ్రహాన్ని అక్కడే ప్రతిష్ఠించమని బోజ రాయులను కోరారట, బోజారాయులు నిర్మించిన అభయాంజనేయ స్వామి ఆలయమే నేటి ఊరుకొండ పేట అభయాంజనేయ స్వామిగా ప్రసిద్ధిగాంచింది. ఈ ఆలయ ప్రాంగణంలో సుమారు 40 అడుగుల ఎత్తులో శంకరుని విగ్రహం భక్తులకు కనువిందు చేస్తుంది. పదోత్సవాల కోసం ప్రత్యేకంగా తయారు చేసిన రథం కూడా ఆకట్టుకునేలా ఉంటుంది. స్వామివారికి ప్రతి సంవత్సరం పుష్య బహుళ అమావాస్య తుదుల ప్రకారం ఉత్సవాలు జరుపుతారు. రథోత్సవం, శకటోత్సవం వంటి ఉత్సవాలకు ఇతర ప్రాంతాల నుంచి సైతం భక్తులు భారీగా వస్తుంటారు ఆలయం ఎదుట ఉన్న గుట్టలపై ఉన్న కోనేరులో నీరు నిరంత రంగా ఉంటుంది.ప్రతి శని మంగళవారంలో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి వచ్చి వ్రతాలు వాహన పూజలు చేయించుకుంటారు.ప్రతి ఏటా పుష్య మాసం, బహుళ ద్వాదశి సందర్భగా ఉర్కొండ పేట ప్రజలు వైభవంగా స్వామివారికి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు.ఎనిమిది రోజులపాటు ఘనంగా జరిగే ఈ బ్రహ్మోత్సవాలు ఈనెల 27 తేదీ రోజున జరిగే రథోత్సవంలో భక్తులు పాల్గొంటారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలం దేవునిపడకల్ గ్రామానికి చెందిన రావిచేడ్ మల్లేష్ ఇటీవల ద్విచక్ర వాహనం ఢీకొని ప్రమాదానికి గురయ్యాడు.మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందడం జరిగింది.ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకుల సహకారంతో ముఖ్య మంత్రి సహాయ నిధి దరఖాస్తు చేసుకోగా బాధితుడు మల్లేష్ కు 14 వేల రూపాయల చెక్కును హైదరాబాదులోని ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి బాధితునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి, శతబ్ది టౌన్ షిప్ చైర్మన్ కాసు శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గట్ల కేశవరెడ్డి,మాజీ సర్పంచ్ కడేమోని శ్రీశైలం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్యామ్ సుందర్ రెడ్డి, విష్ణు గౌడ్, అంబటి బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆహ్వానం

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం ఎనిమిది గంటల 30 నిమిషాలకు గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించబడను కావున అధికారులు, గ్రామస్తులు,ప్రజాప్రతినిదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు యువజన కాంగ్రెస్ మరియు ఎన్ ఎస్ యు ఐ, అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మనవి.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి


**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన గుంత సింహయ్య ఆరోగ్యంతో మరణించడం జరిగింది విషయం స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా 3,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో, మాజీ ఎంపిటిసి మల్లె కేడి అంబాజీ, మాజీ ఉపసర్పంచ్, అజీజ్ , మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, ఎల్ మల్లేష్, విష్ణు, సిహెచ్ లక్ష్మణ్, రమేష్, సిహెచ్ శివ, ఎరుకలి ఆంజనేయులు, జంగయ్య,ఆఫ్తాబ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు



**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలోని యుపిఎస్ దుర్గయ్య పల్లె ప్రాథమికోన్నత పాఠశాలలోని విద్యార్థులకు ప్రముఖ ట్రెండ్స్ షాపింగ్ మాల్ వారు విద్యార్థులకు శనివారం చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. సందర్భంగా గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలకు మెడల్స్, ప్రశంసా పత్రాలను అందించారు. వీరితోపాటు పదిమంది విద్యార్థులకు ప్రోత్సాహక ప్రశంసా పత్రాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేణుక పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కౌన్సిల్ కు వీడుకోలు సమావేశం




### మంచి పనులు చేసేవాళ్లు మళ్లీ మళ్లీ గెలుస్తారు.

### ప్రజలకు సేవ చేయడం గొప్ప విషయం..

### పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ. చింతకుంట విజయరమణ రావు.

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి :** శనివారం పెద్దపల్లి, సుల్తానాబాద్ పురపాలక సంఘ సమావేశ మందిరాలలో మున్సిపల్ కౌన్సిల్ ఆత్మీయ వీడ్కోలు సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ పాలకవర్గం సభ్యులను, మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి, గాజుల లక్ష్మి లను ఎమ్మెల్యే శాలువాతో సినిమా నుంచి జ్ఞాపకాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు సేవ చేసేందుకు ప్రజాప్రతినిధులకు అవకాశం ఉంటుందని అన్నారు. నిరంతరం ప్రజల సంక్షేమం కోసం శ్రమించాలన్నారు. ప్రజలకు మంచి పనులు చేసి వారి మన్ననలుపొందితే మళ్లీ మళ్లీ గెలుస్తామన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ ప్రపోజల్స్ మేరకు పలుమార్లు మున్సిపల్ కౌన్సిలర్ గా ఎన్నికైన స్వర్గీయ కొంతం శ్రీనివాస్ రెడ్డి శిలాఫలకాన్ని పురపాలక సంఘంలో ఏర్పాటు చేస్తామని, జిల్లా కలెక్టర్ తో మాట్లాడి పెద్దపల్లి మున్సిపాలిటీకి డిసాస్టర్ మేనేజ్మెంట్ కోసం టాస్క్ ఫోర్స్ వెహికల్స్ ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఐదు సంవత్సరాల పాటు పెద్దపల్లి, సుల్తానాబాద్ పట్టణ ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,వైస్ చైర్మన్ బిరుదు మమత కృష్ణ,పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప,సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినుపల ప్రకాష్ రావు,మున్సిపల్ పాలకవర్గం సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేటితో ముగిసిన మున్సిపల్ పాలకవర్గం పదవి కాలం




### పాలకవర్గాన్ని సన్మా నించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి):** కల్వకుర్తి మున్సిపల్ పాలకవర్గ సభ్యుల పదవీకాలం ముగియడంతో మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ 5 సంవత్సరాలు ప్రజలకు అందుబాటులో మున్సిపాలిటీ నీ అన్ని విధాలుగా పార్టీలకు అతీతంగా సేవలందించిన చైర్మన్ కౌన్సిలర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అధికారులు తది తరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందచేయాలి

### బిఆర్ యస్ పార్టీ యువనేత అల్లుడు కృష్ణ



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** అర్హులైన పెద్ద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలని బిఆర్ఎస్ పార్టీ పార్టీ యువనేత, ఉప్పల వెంకటేష్ యువసేన నాయకులు అల్లుడు కృష్ణప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను ఇలాంటి షరతులు లేకుండా అర్హులైన వారికి అమలు చేయాలని ప్రభుత్వం పెంచుతామన్న ఆసరా పెన్షన్లు సత్వరమే పెంచాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని, రైతు భరోసాని వెంటనే ఇవ్వాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.

# ములుగు నియోజక వర్గంలో టాస్క్ రీజినల్ సెంటర్ ప్రారంభం




### తెలంగాణ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వరంగల్ జిల్లా ములుగు నియోజకవర్గంలోని నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనకై ప్రభుత్వం చేపట్టిన తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ శిక్షణ కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంరాష్ట్ర పంచాయితీరాజ్ గ్రామీణాబి .వృద్ధి, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖామాత్యులుడాక్టరు దనసరి అనసూయ అలియాస్(సీతక్క) తో కలిసి ప్రారంబించిన తెలంగాణ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి


# ఆడబిడ్డ ఉన్నత చదువుల కోసం చేయూత

### ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి):** కల్వకుర్తి పట్టణంలో నివాసముంటున్న కేరళ రాష్ట్రానికి చెందిన నిరుపేద యువతి జూన జాన్సన్ తండ్రి కామినేని మహేష్ చదువు పైన ఆసక్తితో ఎయిర్ ఫోర్స్ చదువు కోవాలనే పట్టుదల కోరికతో ఆర్థిక స్థోమత లేకపోవడంతో మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ని సంప్రదించగా వెంటనే స్పందించి జూన జాన్సన్ అనే నిరుపేద అమ్మాయి చదువు కోసం 20,000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగింది.

# ముత్యాలమ్మ దేవాలయం నిర్మాణం కోసం చేయూత



### చారి ట్రబుల్ ట్రస్టు చైర్మన్ ఛైర్మన్ ఉప్పల వెంకటేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలం కోరంతకుంట తండా గ్రామపంచాయతీకి చెందిన పోతురాజుకుంట తాండ ముత్యాలమ్మ దేవాలయ నిర్మాణం కోసం 50వేల రూపాయలు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ మరియు తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో,తలకొండ పల్లి మండల మాజీ సర్పంచ్ ల సంఘం అద్యక్షుడు గోపాల్ నాయక్ , రవీందర్, రమేష్ ,రవి, తావుర్య నాయక్, పాల్గొన్నారు.

## తెలంగాణలో కాంగ్రెస్ ప్రజాపాలనలో గ్రామసభలు అట్టర్ ప్లాప్

**పోలీసు పహారాతో గ్రామాలను నింపేసి గ్రామసభలా!!**

**ప్రశ్నించిన లబ్ధిదారులపై మీ కాంగ్రెస్ నాయకుల జులూమ్ ఏంటి?**

**స్థానిక సంస్థల ఓట్ల కోసమే కాంగ్రెస్ పార్టీ గ్రామసభల డ్రామా**

**భాజాపా మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి గాలి సంపత్ యాదవ్**

**మేడ్చల్ :** నాలుగు కొత్త పథకాలకు లబ్దిదారుల ఎంపికపై తెలంగాణలో నిర్వహిస్తున్న గ్రామసభలలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎంత వ్యతిరేకత ఉందో క్లియర్ గా వ్యక్తమయిం దని భాజాపా మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి గాలి సంపత్ యాదవ్ అన్నారు.. గ్రామసభలు ఉద్రిక్తంగా మరదమీ కాకుండా , అధికారులను,నేతలను,ఎక్కడి కక్కడే గ్రామస్థులు నిలదీసారన్నారు. గ్రామసభలు జరిగిన తీరు సూస్తే ఇది ముమ్మాటికీ ప్రజావ్యతిరేక పాలననే అనడంలో ఎలాంటి అతిషయోక్తి లేదన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం దరఖాస్తుల ప్రభుత్వంగా మారింది ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి దరఖాస్తులు తీసుకోవడంతోటే కాలం వెళ్లబుచ్చుతుంది ఇన్ని దరఖాస్తులు తీసుకొని కేవలం అర్హులను మాత్రమే గుర్తిస్తున్నారు, ఇంకా లబ్ధిదారులను ఎప్పుడు ఫైనల్ చేస్తారో ఏ అధికారి చెప్పటం లేదన్నారు.వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి, ప్రజలను ముప్పు తిప్పలు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పాలిట అభయహస్తం కాదు..! ఇది భస్మాసుర హస్తంగా మారిందణి గాలి సంపత్ యాదవ్ విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నమ్మి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేశారు, కానీ! గ్రామ సభల పేరుతో ప్రజలను మరొకసారి వంచించడానికి ప్రభుత్వం సిద్ధమైనట్టుగా తెలుస్తుంది, స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని ఓట్ల కోసమే గ్రామ సభల డ్రామా ఆడుతున్నారణి దుయ్యబట్టారు. ములుగు బుట్టాయిగూడెంలొ జరిగిన గ్రామసభలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన కుమ్మరి నాగేశ్వరరావు బడుగు వర్గాలకు చెందిన దళితుడు ఆయన నా చావుతోనైనా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలని ప్రాణత్యాగం చేయబోయాడు,ఇకనైనా రాష్ట్రప్రభుత్వం కళ్లుతెరిచి నిజమైన అర్హులైన ప్రతీ ఒక్కరికీ పథకాలు అందేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.లేనిచో భాజాపా ఆధ్వర్యంలో పోరాటం ఉధృతం చేస్తామని గాలి సంపత్ యాదవ్ హెచ్చరించారు.

## అవినీతి కేసులు తప్పించుకునేందుకు సునీల్ రావు బిజెపిలో చేరారు

### బిఆర్ఎస్ ఎంఎల్ఏ గంగుల కమలాకర్

**కరీంనగర్ :** అవినీతి కేసులు తప్పించుకునేందుకు కరీంనగర్ మేయర్ సునీల్ రావు బిజెపిలో చేరారని బిఆర్ఎస్ ఎంఎల్ఏ గంగుల కమలాకర్ మండిపడ్డారు. సునీల్ రావు చేసిన కామెంట్లకు గంగుల రీకౌంటర్ ఇచ్చారు. తమ జోలికి వస్తే ఊరుకోమని సునీల్‌ను హెచ్చరించారు. సునీల్‌కు మేయర్ పదవి ఇవ్వొద్దని గతంలో తాను చెప్పానన్నారు. కరీంనగర్ మేయర్ సునీల్ స్వార్ధపరుడని దుయ్యబట్టారు. అవినీతికి పాల్పడితే తనతో పాటు సునీల్‌పై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ భవిష్యత్ కోసం పార్టీలు మారుతూ తనపై ఆరోపణలు చేయడం సరికాదని గంగుల సూచించారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడే సునీల్ రావు అవినీతి పాల్పడ్డాడని, కేసులకు భయపడి బిఆర్ఎస్ లో చేరారని, ఇప్పుడు బిఆర్ఎస్ నుంచి బిజెపిలో చేరారని గంగుల ధ్వజమెత్తారు. అవినీతి చేయడంలో సునీల్‌ను మించిన వారు లేరన్నారు.

## కెసిఆర్ ఎం చేశారో.. ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా అలాంటి పనులే చేస్తున్నారు

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆగ్రహం**

**హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. గత పదేళ్లలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఎం చేశారో.. ఇప్పుడు సిఎం రేవంత్ రెడ్డి కూడా అలాంటి పనులే చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం కరీంనగర్ మేయర్ సునీల్ రావు బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఆయనతోపాటు మరో 10మంది కార్పొరేటర్లు కూడా కమలం తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్, కాంగ్రెస్ పై విమర్శలు చేశారు. హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు పేరిట కాలక్షేపం చేస్తుందని దుయ్యబట్టారు. బిఆర్ఎస్ నేతలపై పెట్టిన కేసులన్నీ ఏమయ్యాయని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్‌పై ఆధారాలు ఉన్నాయన్నారని.. ఇప్పుడు దాని ఊసే లేదన్నారు. ఇక, ఈ ఫార్ములా కారు రేసు కేసు ఏమైందని నిలదీశారు. ఫామ్‌హౌస్ కేసు విచారణ ఏమైందని.. ప్రజల దృష్టి

# లబ్ధిదారుల ఎంపిక పకడ్బందీగా ఉండాలి

**రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి**

**ప్రతి మండలంలోని ఒక గ్రామంలో 4 పథకాల ప్రారంభ కార్యక్రమం**

**పండగ వాతావరణం లాంచింగ్ కార్యక్రమం నిర్వహించాలి**

**అర్హులు మాత్రమే ఉండేలా అప్రమత్తంగా ఉండాలి.**

**గ్రామాలలో సీఎం సందేశం వినిపించాలి.**

**నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్ల పై వీడియో కాన్ఫరెన్స్**

**పాల్గొని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష.**






**అగ్నిధారన్యూస్,పెద్దపల్లి, జనవరి 25:**4 నూతన పథకాల లాంచింగ్ కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.శనివారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి నూతన పథకాల లాంచ్ ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ.. గ్రామ, వార్డు సభలను సమర్ధవంతంగా నిర్వహించినందుకు అధికారులకు ముందుగా అభినందనలు తెలిపారు. గణతంత్ర దినోత్సవం నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డుల జారీ పథకాలను లాంఛనంగా ప్రతి మండలంలోని ఒక గ్రామంలో ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ప్రతి మండలంలో 250 నుంచి 400 వరకు ఇండ్లు ఉన్న గ్రామాలను స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ఈ గ్రామాలను ఎంపిక చేయాలని అన్నారు. ప్రజా పాలన ప్రారంభించే గ్రామాల జాబితా, గ్రామాలలో 4 పథకాల లబ్ధిదారుల వివరాలను నిర్ణిత నమునాలలో పంపాలని కలెక్టర్లకు సిఎస్ తెలిపారు.

జనవరి 26న ఎంపిక చేసిన గ్రామాలలో మధ్యాహ్నం ఒంటి గంటకు 4 పథకాలను అధికారికంగా ప్రారంభించాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగాలని, 4 పథకాలకు సంబంధించి సదురు గ్రామాల్లో అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరేలా చూడాలని అన్నారు.

4 నూతన పథకాల లాంచింగ్ లో అర్హులు మాత్రమే జాబితాలో ఉండేలా అప్రమత్తంగా ఉండాలని, గ్రామ సభలలో స్వీకరించిన నూతన దరఖాస్తులను సైతం పరిశీలించి అర్హులు ఉంటే రేపటి జాబితాలో యాడ్ చేయాలని అన్నారు.

నూతన రేషన్ కార్డుల జారీ ను తహసిల్దార్ బృందం, ఇందిరమ్మ ఇండ్ల జాబితాను ఎంపీడీవో బృందం, రైతు భరోసా జాబితా ను మండల వ్యవసాయ అధికారి బృందం, ఇందిరమ్మ రైతు భరోసా జాబితా ను ఏపిఓ %ద% నరేగా బృందం పరిశీలించి, ఆ జాబితాలో అర్హులు మాత్రమే ఉండేలా పథకాలు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం పండుగ వాతావరణం లో జరగాలని, 4 పథకాలకు సంబంధించి లబ్దిదారులు లంచ్ కార్యక్రమానికి వచ్చేలా చూడాలని, లబ్ధిదారుల వివరాలను గ్రామాలలో ప్రదర్శించాలని తెలిపారు. లాంచింగ్ కార్యక్రమానికి ప్రతి గ్రామంలో మంచి ఆడియో వీడియో ఏర్పాట్లు చేయాలని, ముందస్తుగా ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రతి గ్రామంలో ప్రదర్శించాలని సీఎస్ అన్నారు.4 పథకాలకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రజలకు మరో సారి వివరించాలని, ఎంపిక కాబడిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు జారీ చేయాలని, అనంతరం ప్రజా ప్రతినిధులు తమ సందేశాలు అందించాలని, లంచ్ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులను, ప్రభుత్వ అడ్వైజర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్ లను ఆహ్వానించాలని సీఎస్ పేర్కొన్నారు.4 పథకాల లాంచింగ్ కోసం ఎంపిక చేసిన గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు పంపి, నేడు క్షేత్రస్థాయి విచారణ చేయాలని , ఆ దరఖాస్తులలో అర్హులు ఉంటే పేర్లు నమోదు చేసి రేపటి లాంచింగ్ కార్యక్రమంలో పథకాలను సంబంధిత లబ్ధిదారులకు వర్తింపజేయాలని అన్నారు.ప్రతి మండలంలో 4 పథకాల లాంచింగ్ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, ఎక్కడ ఎటువంటి గందరగోళం జరిగేందుకు వీలు లేదని, ప్రభుత్వ పథకాలు అర్హులైన చివరి లబ్ధిదారుడు వరకు చేరుతాయనే విశ్వాసాన్ని ప్రజలలో కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోషించని కొడుకులకు,కూతుర్లకు కౌన్సిలింగ్




**జగిత్యాల :** కన్న తల్లి,దండ్రులను పోషించక నిరాధరిస్తున్న కొడుకులు ,కూతుర్లకు,వారి కోడళ్లకు తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు కౌన్సిలింగ్ చేయడంతో తాము తమ తల్లిదండ్రులను పోషిస్తూ,బాగోగులుచేసుకోవడానికి సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చారు.శనివారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రం కు ఆ కొడుకులు, కూతుర్లను,కోడళ్లను ఆ వృద్ధ తల్లిదండ్రుల అభ్యర్ధన పై పిలిపించి వయోవృద్ధుల చట్టం పై అవగాహన కల్పించి,తల్లిదండ్రులను పోషించక నిరాదరణకు గురిచేస్తే ట్రిబ్యునల్ అధికారి అయిన ఆర్డీవో 6 మాసాలకు పైగా జైలు శిక్ష,జరిమానా విధించే వీలు ఆ చట్టంలో ఉందని,మాయ మాటలతో,బెదిరింపులతో వారి ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకున్నా అట్టి ఆస్తులు తిరిగి ఆ తల్లిదండ్రుల పేరిట మార్పిడి చేసే అధికారం జిల్లా కలెక్టర్ కు ఉందని కౌన్సిలింగ్ చేశారు.జిల్లా కేంద్రానికి చెందిన గొంటాల నారాయణ, శ్యామల అనే వృద్ధ తల్లిదండ్రులను ఆమె పెద్ద కుమారుడు ,పెద్ద కోడలు,చిన్న కొడుకు,చిన్న కోడలు పోషించక వేధింపులకి గురి చేస్తున్నారని ,మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెంది జగిత్యాల పట్టణంలో అద్దెకు ఉంటున్న వృద్ధ తల్లిదండ్రులు పొద్దటి వీరయ్య, అనసూయ లను జగిత్యాల లోనే చిరు వ్యాపారాలు చేసుకుంటున్న ఇద్దరు కుమారులు,కోడళ్లు నిరాదరిస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని , జిల్లా కేంద్రానికే చెందిన ఆవాల కనకయ్య,కాంతమ్మల ను వారి ఇద్దరు కూతుళ్లకు సమానంగా ఆస్తులు పంచి ఇచ్చినప్పటికీ పోషించడం లేదనే కారణంగా సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ కు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ప్రతినిధులు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో గౌరిశెట్టి విశ్వనాథం,వెల్మల ప్రకాశ్ రావు,కరుణ తదితరులు ఆ కనికరం లేని కొడుకులు,కోడళ్లకు ,కూతుర్లకు శనివారం కౌన్సెలింగ్ ఇవ్వడం తో వారు ఆ తల్లిదండ్రులను పోషిస్తామని,లేకుంటే తమపై చట్ట ప్రకారము ట్రిబ్యునల్ చైర్మన్ అయిన ఆర్డీవో కు కేసు దాఖలు చర్యలు తీసుకోవాలని స్టాంపు పేపర్ పై ఒప్పంద పత్రం రాసిచ్చారు..ఈ కౌన్సి లింగ్ లో కొడుకులు,కోడళ్లు, కూతుర్లు,తల్లిదండ్రులు,వారి బంధువులు పాల్గొన్నారు.




Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com